


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 217 | గురువారం 23 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05




## ఆన్‌లైన్ గేమింగ్ రూల్స్ మే 1 నుంచే అమల్లోకి

- ఐటీ శాఖ పరిధిలో డిజిటల్ రూపంలో కార్యకలాపాలు
- ఆన్‌లైన్ గేమ్‌ల నియంత్రణ, గుర్తింపు దీని బాధ్యతే
- వినోద గేమ్‌ల రిజిస్ట్రేషన్ ఆప్షనల్ మాత్రమే
- ఈ-స్పోర్ట్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర ఐటీశాఖ


## వ్యాధులు నియంత్రణకు
# ప్రత్యేక డ్రైవ్

- నెలలోగా వైద్య కళాశాలలు ప్రారంభించాలి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- సంజీవని ప్రాజెక్టు, పాపులేషన్ మేనేజ్‌మెంట్ సీఎం చంద్రబాబు సమీక్ష
- నెలలోగా పీపీపీ వైద్య కళాశాలలు పట్టాలెక్కాలని సంతానోత్పత్తి రేటు 2.1 చేరుకోవడమే లక్ష్యం కావాలని అధికారులకు ఆదేశం



**అమరావతి**

రాష్ట్రంలో పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీల పనులు నెల రోజుల్లో ప్రారంభించేలా ఆయా సంస్థలకు అప్పగించా లని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముందుగా ఫేజ్-1లోని 4 మెడికల్ కాలేజీలు మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఫేజ్-2లో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2026-31 త్వరలోనే తీసుకురావాలని నిర్దేశించారు. - మిగతా3లో



## ఏపీ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు
# కన్నుమూత

- హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో నాదెండ్ల భాస్కరరావు మృతి
- వృద్ధాప్య సమస్యలతో చికిత్స పొందుతూ కన్నుమూత
- 1935 జూన్ 23న గుంటూరులో జన్మించిన నాదెండ్ల భాస్కరరావు



## మల్లికార్జున ఖర్గేకు ఈసీ నోటీసులు

- ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం
- తీవ్రంగా పరిగణించిన ఎన్నికల సంఘం
- ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్‌తో కూడిన కేంద్ర మంత్రుల బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి విజ్ఞప్తి



## బంగాల్‌లో కాంగ్రెస్ ఖాతా తెరవదు

- మమత ఎంత ప్రయత్నించినా బంగాల్‌లో బాబ్రీ మసీద్ నిర్మించనివ్వం
- అసోంలోనూ దానికి ఘోర ఓటమి తప్పదు
- "నేడు బంగాల్ మొత్తం సిండికేట్‌తో అల్లాడిపోతోంది.
- మే 5వ తేదీ తర్వాత, ఈ సిండికేట్ సభ్యులు బంగాల్ వదలి పారిపోతారు."



## దిగ్బంధనాన్ని తొలగిస్తేనే శాంతి చర్చలకు వస్తాం.. స్పష్టం చేసిన ఇరాన్

- దిగ్బంధనాన్ని తొలగించాలని తాము అమెరికాను అడిగాం
- అందుకు అమెరికా కూడా సిద్ధంగా ఉన్నట్లు తమకు కొన్ని సంకేతాలు అందాయి




## భారత్ వస్తున్న నౌకపై ఇరాన్ దాడి

- హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తత
- ఈ నౌక ఇండియాకు వస్తున్నప్పటికీ, అది ఇండియా నౌక కాదు.
- ఈ మూడు నౌకల్లో ఒకటి పనామాకు చెందిన ఎంఎస్‌సీ ఫ్రాన్సెసా కాగా, రెండోది లైబీరియాకు చెందిన ఎపామినోడోస్ అనే నౌక. మూడో నౌక గ్రీక్‌కు చెందిన యుఫోరియా

# ఇకపై వైఎస్సార్సీపీ ఆటలు సాగవు



- జగన్ సహా వైఎస్సార్సీపీ నేతలంతా హత్యా రాజకీయాలు చేస్తున్నారు
- గోరంట్ల బుచ్చయ్య చౌదరి
- వైఎస్సార్సీపీ నాయకులు అరాచకవాదులుగా మారారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆగ్రహం
- విచ్ఛిన్నకర శక్తులకు తాడేపల్లి ప్యాలెస్ కేంద్రబిందువైందని ఇకపై ఆ పార్టీ నేతల ఆటలు సాగవని వెల్లడి

**అమరావతి**

వైఎస్సార్సీపీ నాయకులు అరాచకవాదులుగా మారారని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సహా వైఎస్సార్సీపీ నేతలు హత్యా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పరిటాల రవి కేసు తిరగదోడితే జగన్ ప్రమేయం బయటపడుతుందని పరిటాల హత్య కేసులో హంతకులు ఎవరో తేల్చాలని డిమాండ్ చేశారు. వివేకా హత్యను గుండెపోటుతో - మిగతా3లో



## ఆ సూత్రం ప్రతి నిర్ణయానికి కేంద్ర బిందువుగా ఉండాలి

- 'దేశంపై పౌరులకు, అలాగే ప్రపంచానికి కూడా ఎన్నో గొప్ప అంచనాలు'
- ప్రజా సేవ చేసేవారు జీవితాంతం నేర్చుకునే తత్వానికి ఉదాహరణలుగా నిలవాలి
- దేశవ్యాప్తంగా ఉన్న కోటి మందికి పైగా సివిల్ సర్వెంట్లకు ప్రధాని మోదీ లేఖలు

## పెట్టుబడులకు కేంద్రబిందువుగా
# ఉత్తరాంధ్ర

- 'క్లీన్ ఎనర్జీ ప్లాంట్'కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- ఉత్తరాంధ్రకు రాబోతున్న మరో భారీ ప్రాజెక్టు
- మొత్తం రూ.5,400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న ప్రాజెక్టు
- సుమారు 2,100 మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం




**అమరావతి**


ఉత్తరాంధ్రకు మరో భారీ ప్రాజెక్టు రాబోతుంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యు ఎనర్జీ గ్లోబల్ సంస్థ 6 గిగా వాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం 5 వేల 400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కీలక అడుగులు పడనున్నాయి. డీకార్బనైజేషన్ రంగంలో ముందంజలో ఉన్న ఈ సంస్థ సుమారు 4 వేల 200 కోట్ల పెట్టుబడితో 6 గిగా వాట్ల సోలార్ ఇంగాట్ వేఫర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. దీంతో పాటు మరో 12 వందల కోట్ల వ్యయంతో 125 మెగా వాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టును నిర్మించనుంది. ఈ రెండు ప్రాజెక్టులు వచ్చే రెండేళ్లలో పూర్తి కానున్నాయి. వీటి ద్వారా సుమారు 2 వేల వంద మందికి ఉపాధి అవకాశాలు - మిగతా3లో

# ఏపీ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

సీనియర్ రాజకీయవేత్త, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న భాస్కరరావు వృద్ధాప్య సమస్యలతో తుదిశ్వాస విడిచారు. నాదెండ్ల భాస్కర్‌రావు 1935 జూన్ 23లో గుంటూరులో జన్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతి తక్కువ కాలం ముఖ్యమంత్రిగా నాదెండ్ల భాస్కరరావు పనిచేశారు. 1984 ఆగస్టు 16 నుంచి సెప్టెంబరు 16 వరకు 31 రోజులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నాదెండ్ల భాస్కరరావు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 31 రోజుల పాటు సీఎం పీఠంపై కూర్చున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే 'ఆగస్టు సంక్షోభం'లో అతను కీలక పాత్రధారి. అప్పట్లో ఎన్టీఆర్ వెన్నంటే ఉండి, ఆపై ఆయనకే సవాల్ విసిరిన వైనం నేటికీ చర్చనీయాంశమే.

### రాజకీయాల్లో కీలక పాత్ర

1935 జూన్ 23న గుంటూరులో జన్మించిన నాదెండ్ల భాస్కరరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన 1978లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై, మర్రి చెన్నారెడ్డి, అంజయ్య మంత్రివర్గాల్లో కీలక శాఖలను నిర్వహించారు. 1982లో నందమూరి తారక రామారావు 'తెలుగుదేశం' పార్టీని స్థాపించినప్పుడు భాస్కరరావు కీలక పాత్ర పోషించారు. 1983 ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించాక, ఎన్టీఆర్? కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఎన్టీఆర్



టెక్సాస్‌లో గుండె శస్త్రచికిత్స చేయించుకుని తిరిగి వచ్చిన వేళ రాష్ట్ర రాజకీయాలు అనూహ్య మలుపు తిరిగాయి. కాంగ్రెస్ మద్దతుతో 1984 ఆగస్టు 16న భాస్కరరావు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సరిగ్గా నెల రోజులకే పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. తిరిగి కాంగ్రెస్‌లో చేరి 1998లో ఖమ్మం ఎంపీగా గెలుపొందారు. 2019లో ఆయన బీజేపీలో చేరారు. ప్రస్తుతం ఆయన వారసుడిగా నాదెండ్ల మనోహర్ ఏపీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అభిమానులు అంతిమ నివాళులు అర్పించుకోవడానికి వీలుగా, ఆయన పార్థివ దేహాన్ని జూబిలీహిల్స్ లోని వారి స్వగృహం వద్ద ఉంచనున్నారు. గురువారం (ఏప్రిల్ 23, 2026) మధ్యాహ్నం 4 గంటలకు పంజాగుట్ట, హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు.


మంత్రుల సంతాపం: నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్? సహా మంత్రులు సంతాపం తెలిపారు. భాస్కర్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్న సీఎం చంద్రబాబు, అతని కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఫోన్‌లో పరామర్శించారు. న్యాయవాది, రాజకీయవేత్తగా ఆయనకున్న పరిజ్ఞానం ఎంతో విలువైందన్న పవన్, పితృవియోగం బాధ నుంచి నాదెండ్ల మనోహర్ త్వరగా కోలుకోవాలని ఆయన కోరుకున్నారు.

# భారత్ లో పెరుగుతున్న ఆటమ్నల్ రొమాన్స్

ఒకప్పుడు అరవై ఏళ్లు వచ్చాయంటే... ఆధ్యాత్మిక చింతన, మనవలు, మనవరాళ్లతో కాలక్షేపం, విశ్రాంతి జీవితం మాత్రమే గుర్తుకు వచ్చేది. కానీ ఆధునిక భారత వృద్ధతరం మాత్రం నాకొక గాల్ ఫ్రెండ్ కావాలిరా అంటూ పాడుకుంటున్నారు. యూత్‌తో పోటీ పడి మరీ డేటింగ్ యాప్‌ల్లో ఖాతాలు తెరుస్తున్నారు. ప్రేమ, తోడు కోసం సెకండ్ ఇన్నింగ్స్ కోసం అడుగులు వేస్తున్నారు. విదేశాల్లో సాధారణమైన ఆటమ్నల్ రొమాన్స్ అంటే మలి వయసు ప్రేమ ఇప్పుడు భారత్‌లో కూడా చాలా వేగంగా విస్తరిస్తోంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా వంటి మెట్రో నగరాల్లో వృద్ధుల కోసం ప్రత్యేకంగా సింగిల్ మిక్సర్స్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ వారు రిటైర్‌మెంట్ ప్లాన్లు, ఆరోగ్య విశేషాలు చర్చించుకుంటూనే తమకు నచ్చిన తోడును ఎంచుకుంటున్నారు. భారత్‌లో సగటు ఆయుర్దాయం 50 నుంచి 71 ఏళ్లకు పెరిగింది. అంటే రిటైర్‌మెంట్ తర్వాత కూడా సుమారు రెండు దశాబ్దాల జీవితం మిగిలే ఉంటోంది. పిల్లలు విదేశాల్లో లేదా ఇతర నగరాల్లో స్థిరపడటం వల్ల సుమారు 15 శాతం మంది వృద్ధులు నగరాల్లో ఒంటరిగా ఉంటున్నారు. ముఖ్యంగా కోవిడ్ తర్వాత ఒంటరిగా ఉండటం మానసిక ఆందోళనలు, డిప్రెషన్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. వీటిపై అవగాహన పెరిగింది. కేవలం శారీరక ఆకర్షణ కంటే, మనసు విప్పి మాట్లాడే ఒక తోడు ఉండాలనే కోరిక వారిని ఈ దిశగా నడిపిస్తోంది. " మేం కూడా సంతోషంగా ఉండటానికి అర్హులమే" అనే భావన ఇప్పుడు బలపడుతోంది. ప్రముఖ నటుడు ఆశిష్ విద్యార్థి 57 ఏళ్ల వయసులో రూపాలి బరువాను వివాహం చేసుకున్నారు. జీవితంలో ఏ దశలోనైనా తోడు అవసరమని, సంతోషంగా ఉండే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఆయన చెప్పుకొచ్చారు. వారిద్దరూ కలిసి ఫిఫ్టీ ప్లస్ జిందగీ అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా తమ ప్రయాణాన్ని పంచుకుంటున్నారు. బాలీవుడ్ నటి సుహాసిని ములే 60 ఏళ్ల వయసులో వివాహం చేసుకున్నారు. ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయిన ఒక శాస్త్రవేత్తను పెళ్లి చేసుకున్నారు. సమాజం ఒత్తిడి వల్ల కాకుండా, తనకు తోడు కావాలని అనిపించినప్పుడు మాత్రమే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. సెలబ్రిటీలే కాకుండా సామాన్యులు కూడా ఈ బాటలో ఉన్నారు. కేరళకు చెందిన గోకుల్ శ్రీధర్ అనే వ్యక్తి తన తల్లి పడుతున్న కష్టాలు చూసి పునర్వివాహం చేశాడు. ఇది 2013లో సంచలనంగా మారింది. కునాల్ అశోక అనే ఇద్దరు బాల్య స్నేహితులు సుమారు 35 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. అప్పటికే వారి భాగస్వాములను కోల్పోయారు. చివరకు 2023లో వాళ్ల 60వ ఏట వివాహ బంధంలోకి అడుగు పెట్టారు. టెక్నాలజీ కేవలం యువతకే కాదు, వృద్ధులకు కూడా వరంగా మారింది. నేడు భారతీయ వృద్ధులు ఉపయోగిస్తున్న టాప్ యాప్‌లు ఒకసారి పరిశీలిస్తే ఆసక్తికరంగా ఉంటుంది. 50 ప్లస్ క్లబ్‌ను కేవలం వీళ్ల కోసమే రూపొందించారు. ట్రూలీ మాడ్లీ ఏ యాప్ కూడా 50 ప్లస్ వాళ్లకు క్రియేట్ చేశారు. ఇందులో సబ్‌స్క్రిప్షన్‌లు కోవిడ్ తర్వాత భారీగా పెరిగింది. క్వాక్‌క్వాక్ అండ్ బాంబుల్ అనే యాప్ ప్రాంతీయ భాషల్లో సపోర్ట్ చేస్తుంది. అందుకే ఇందులో ఉండే వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. అయితే డేటింగ్ యాప్‌లలో పురుషులు ఎక్కువగా యూజ్ చేస్తున్నారు. మహిళలు నేరుగా మిక్సర్స్, సిర్ఫ్ కాఫీ వంటి వెరిఫైడ్ సర్వీస్‌లను ఇష్టపడుతున్నారువాడేంటో అప్పుడే బట్టతల వచ్చేసింది. ఇంత తొందరగా ముసలాడు అయిపోయాడు" అని కామెంట్స్ చేస్తుంటారు. కొందరైతే మరీ దారుణంగా బాడీషేమింగ్ చేస్తారు. రియాల్టీ ఏంటంటే ప్రతి ఒక్కరూ లైఫ్‌లో ముసలోళ్లు అవుతారు. కానీ...అందరికీ ఈ వృద్ధాప్యం రెండు సార్లు వస్తుందట. ఇటీవల జరిగిన ఓ రీసెర్చ్‌లో ఇదే విషయం వెల్లడైంది. సాధారణంగా రిటైర్ అయ్యే ఏజ్ వస్తే అప్పుడు ముసలితనం వచ్చేసినట్టు భావిస్తుంటాం. కానీ...అంత కన్నా ముందు నుంచే మన శరీరంలోని కణాల్లో శక్తి తగ్గిపోతుంది. 25-75 ఏళ్ల మధ్యలో ఉన్న వాళ్ల శరీరాల్లోని కణాల పని తీరుని ట్రాక్ చేశారు. ఆ క్రమంలోనే చాలా మందిలో 44 ఏళ్ల నుంచే కణాల్లో వృద్ధాప్య ఛాయలు కనిపించడం మొదలైంది. 60 ఏళ్లకు పూర్తి స్థాయిలో వృద్ధాప్యం వచ్చేసిందని గుర్తించారు. అంటే దాదాపు రెండు సార్లు ముసలితనం వచ్చేసినట్టే లెక్క. ఇలా శరీరంలోని కణాల్లో శక్తి మెల్లగా తగ్గిపోవడాన్నిలైనర్ ఏజింగ్ గా చెబుతున్నారు పరిశోధకులు. సాధారణంగా 40 ఏళ్లు వచ్చాక మహిళల్లో మెనోపాజ్ ఆగిపోతుంది. అప్పటి నుంచే వాళ్లకు వృద్ధాప్యం వచ్చినట్టు పరిగణిస్తారు. అయితే...పురుషుల్లోనూ 40 ఏళ్లు దాటాక ఇదే పరిస్థితి వస్తున్నట్టు ఈ పరిశోధన వెల్లడించింది. 44 ఏళ్లకు ఎప్పుడైతే వృద్ధాప్యం మొదలవుతుందో అప్పటి నుంచి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుందని ఈ రీసెర్చ్ స్పష్టం చేసింది. మద్యం సేవించే వాళ్లకు ఈ ముప్పు మరింత ఎక్కువ. ఇదే వయసులో మిగతా వ్యాధులు వచ్చేందుకూ ఆస్కారముంటుంది. 40-59 మధ్య వయసున్న వాళ్లలో 40% మందికి హార్ట్ అటాక్‌లు వచ్చే అవకాశముందని వివరించింది. 60 ఏళ్లు దాటాక ఈ రిస్క్ 75% వరకూ పెరుగుతుందని తేల్చి చెప్పింది. సరిగ్గా ఇదే వయసులో పార్కిన్‌సన్, అల్జీమర్స్ లాంటి వ్యాధులూ అటాక్ చేసే ప్రమాదముంది. 40 ఏళ్లు దాటగానే కొందరిలో చర్మం ముడతలుబడిపోతుంది. అదే వృద్ధాప్యానికి సంకేతం. ఈ వయసులోనే మోకాళ్ల నొప్పులు మొదలవుతాయి. గాయాలైతే అవి మానడానికీ చాలా సమయం పడుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం..అంతర్జాతీయంగా 40 ఏళ్లకే వృద్ధాప్యం వస్తున్న దాఖలాలు పెరుగుతున్నాయి. పైగా ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. 2019లో 60 ఏళ్లకు వృద్ధాప్యం వచ్చిన వాళ్ల సంఖ్య 100 కోట్లుగా ఉండగా 2030 నాటికి ఇది 140 కోట్లకి, 2050 నాటికి 200 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.

# దేవినేని ఉమాకు పదవి ఫిక్స్

**విజయవాడ :** తెలుగుదేశంకూటమి అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతోంది. కానీ పార్టీ కోసం పనిచేసి, సీట్లు త్యాగం చేసిన నేతలకు మాత్రం ఇంతవరకు న్యాయం జరగలేదు. అటువంటివారు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. తన విషయంలో నాయకత్వం సరైన రీతిలో వ్యవహరించడం లేదని ఆయన తన అనుచరుల వద్ద బాధపడుతున్నారు. ఈ విషయంలో ఒకరిద్దరు నేతలు కలుగజేసుకొని నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో స్వయంగా సీఎం చంద్రబాబు రంగంలోకి దిగి దేవినేని ఉమామహేశ్వరరావు ను పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ సభ్యుల ఎంపిక సమయంలో తన పేరు వినిపిస్తుందని.. తరువాత పట్టించుకునే వారు కరువవుతున్నారని.. పార్టీ కోసం త్యాగం చేస్తే తనకు కనీస గుర్తింపు లేకుండా పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే చంద్రబాబు దేవినేని ఉమామహేశ్వరరావుకు గట్టి హామీ ఇచ్చినట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక టాక్ నడుస్తోంది.దేవినేని ఉమామహేశ్వరరావుతెలుగుదేశం పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్. చంద్రబాబుతో పాటు లోకేష్ కు అత్యంత సన్నిహితుడు కూడా. అటువంటి నాయకుడు వారు చెప్పడంతో టికెట్ త్యాగం చేశారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ వదులుకున్నారు. అయితే అధికారంలోకి వచ్చిన మరుక్షణం కీలక పదవి ఇస్తామన్న హామీ రెండేళ్లు అవుతున్న కార్యరూపం దాల్చడం లేదు. అయితే తప్పకుండా తనకు న్యాయం చేస్తారని ఎప్పటికప్పుడు సముదాయించుకుంటూ వస్తున్నారు దేవినేని ఉమామహేశ్వరరావు. జూన్లో నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తారు. అందులో టిడిపికి చెందిన ఒక్క పదవిని పాత నేతకు కొనసాగిస్తారు. ఉన్న ఒక్క పదవి కోసం చాలా పోటీ ఉంది. రకరకాల పేర్లు వినిపిస్తున్న తరుణంలో దేవినేని ఉమామహేశ్వరరావు తన బాధను సీనియర్ల వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వారిచ్చిన సమాచారంతో చంద్రబాబు దేవినేని ఉమా తో ప్రత్యేకంగా భేటీ అయినట్లు



సమాచారం. 1998లో తన సోదరుడు దేవినేని వెంకటరమణ అకాల మృతితో టీడీపీ బరిలో దిగారు దేవినేని ఉమామహేశ్వరరావు. ఆ ఎన్నికల్లో గెలిచిన ఆయన.. వరుసగా గెలుస్తూ వచ్చారు. తొలుత నందిగామ నుంచి పోటీ చేసిన ఆయన నియోజకవర్గాల పునర్విభజనతో ఆ నియోజకవర్గము కనుమరుగయింది. 2014లో మైలవరం నుంచి పోటీ చేసి గెలిచిన ఉమాకు మంత్రిగా ఛాన్స్ ఇచ్చారు చంద్రబాబు. ఒకవైపు మంత్రిగా ఉంటూనే తెలుగుదేశం పార్టీ వాయిస్ను బలంగా వినిపించారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో మాత్రం చివరి నిమిషంలో వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణ ప్రసాద్ కోసం టికెట్ వదులుకున్నారు. అయితే ఒక బలమైన నేత త్యాగానికి ఫలితం లేకుండా పోయిందన్న ఆవేదన దేవినేని ఉమామహేష్ లో కనిపిస్తోంది. వాస్తవానికి చంద్రబాబుతో పాటు లోకేష్ కు అత్యంత సన్నిహితుడు దేవినేని ఉమామహేశ్వరరావు. ఆయనకు టికెట్ దక్కలేదంటే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ వారిద్దరూ సముదాయించడంతోనే ఆ టికెట్ వదులుకున్నారు. తనకంటే జూనియర్లకు జిల్లాలో పదవులు లభిస్తే.. తాను మాత్రం రెండేళ్ల పాటు పవర్ పాలిటిక్స్ కు దూరంగా ఉండి పోవాల్సి వచ్చిందన్న ఆవేదన ఆయనలో ఉంది. అయితే చంద్రబాబు మాత్రం ఈసారి బలమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. తప్పకుండా దేవినేని ఉమామహేశ్వరరావుకు పదవి అని అనుచరులు చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

-మొదటిపేజీ తరువాయి

సచివాలయంలో సంజీవని ప్రాజెక్టు, పాపులేషన్ మేనేజ్మెంట్‌పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ, ఆర్థిక, స్వర్ణ గ్రామ- స్వర్ణ వార్డు శాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీలో భాగంగా మెడికల్ కాలేజీలు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, మెడ్ టెక్ ఉత్పాదనలు, స్టార్టప్-ఇన్నోవేషన్, మెడికల్ టూరిజం కింద ఇంటిగ్రేటెడ్ వెల్నెస్ ఫెసిలిటీస్ అందించడం, స్కిల్లింగ్, అమరావతి-వీఈఆర్‌లో మెడిసిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమరావతిలో నేచరోపతి సంస్థ కేంద్ర నెలకొల్పేలా ఆయుష్ శాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని నిర్దేశించారు. ప్రజలకు వైద్య ఖర్చులు భారం తగ్గించేలా ప్రివెంటివ్ హెల్త్ విధానం, సిటిజెన్ హెల్త్ స్క్రీనింగ్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం పబ్లిక్ హెల్త్ డేటాను వినియోగించుకోవాలని సీఎం అన్నారు. సంజీవని ప్రాజెక్టు కింద ఇప్పటివరకు 1.08 లక్షల మందికి వైద్య సేవలు పొందారని, 2.8 లక్షల మందికి మందులు పంపిణీ చేయగా, 19 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాజెక్టు వేగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవల్ని డిజిటలైజ్ చేసినా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆశించిన స్థాయిలో పనిచేయకుంటే ఫలితాలు రావని దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రజారోగ్య రక్షణకు సంబంధించి ప్రచారం జరగడం లేదని ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గించుకునేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అనీమియా, డయాబెటిస్ వంటి వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉందన్నారు.

### జనాభా సంరక్షణ దిశగా అడుగులు

జనాభా నియంత్రణ నుంచి జనాభా సంరక్షణ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2.1 నుంచి 1.5కి తగ్గిందని, అత్యధికంగా కడప జిల్లాలో 1.99 ఫెర్టిలిటీ రేటు ఉంటే, అత్యల్పంగా 1.32 విశాఖపట్నంలో నమోదైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫెర్టిలిటీ రేటు 2.1 లక్ష్యంగా ముందుకు వెళ్లాలని లక్ష్యం కన్నా 6 శాతం తక్కువలో ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. తల్లికి వందనం పాపులేషన్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగమేనని చెప్పారు. మన దేశ కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని దీనిని కాపాడుకునేందుకు మైక్రో ఫ్యామిలీ సంస్కృతి విస్తరించకుండా చూడాలన్నారు. జనాభా నిర్వహణ అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. పాపులేషన్ మేనేజ్?మెంట్‌తో పాటు ప్రజారోగ్య రక్షణకు కార్యాచరణ చేపట్టాలన్నారు. సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల ఎక్కువ మంది అనారోగ్యం పాలవుతున్నారని, పోషకాహారం-ప్రివెంటివ్ హెల్త్ పై దృష్టి పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆయుర్వేద, నేచురోపతి చికిత్సా విధానాలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వారి రికార్డుల ఆధారంగా డైట్ ప్యాట్రన్, పోషకాహారం అందించాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## పెట్టుబడులకు కేంద్రబిందువుగా ఉత్తరాంధ్ర

-మొదటిపేజీ తరువాయి

లభించనుంది. ఆంధ్రప్రదేశ్‌ను క్లీన్ ఎనర్జీ మ్యాప్‌పై మరింత బలంగా నిలబెట్టే మెగా అడుగు త్వరలోనే పడనుంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.8 వేల 175 కోట్ల పెట్టుబడితో లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు కానుంది. వేలాది ఉద్యోగాలు, ప్రపంచస్థాయి సాంకేతికతతో ఈ ప్రాజెక్టు భవిష్యత్ అవసరాలకు శక్తివంతమైన ఆధారంగా నిలవనుంది.

### అభివృద్ధికి మరో మైలు

ఉత్తరాంధ్ర ప్రాంతం ఇప్పటికే భారీ పెట్టుబడులకు కేంద్రబిందువుగా మారుతున్న తరుణంలో మరో భారీ పరిశ్రమ ఆ ప్రాంతంలో ఏర్పాటు కానుంది. విశాఖపట్నం, అనకాపల్లి పరిసరాల్లో ఏర్పాటవుతున్న భారీ స్టీల్, ఫార్మా, పెట్రోకెమికల్, ఐటీ ప్రాజెక్టులు ఈ ప్రాంతాన్ని పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతున్నాయి. ఇటీవల ప్రకటించిన డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పోర్ట్ ఆధారిత అభివృద్ధి కార్యక్రమాలు ఉత్తరాంధ్రకు కొత్త ఆర్థిక వేగాన్ని తీసుకొస్తున్నాయి. తాజాగా రాంబిల్లిలో ఏర్పాటు కానున్న లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్ ప్రాంతీయ పారిశ్రామిక అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనుంది.

## ఇకపై వైఎస్సార్సీపీ ఆటలు సాగవు

-మొదటిపేజీ తరువాయి

చిత్రీకరించింది ఎవరో తేలాలని అలానే ఈ హత్య కేసులో నలుగురు సాక్షులను ఆనవాళ్లు లేకుండా హతమార్చారని ఆరోపించారు. తాను కాపులను విమర్శించినట్లు సాక్షిలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి తెలిపారు. సాక్షి పత్రిక విషపుత్రిక అని అవినీతి, అక్రమాలతో దోచుకుని పత్రిక పెట్టారని ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి అన్నారు. కులాలు, మతాల మధ్య వైషమ్యాలు సృష్టించొద్దని కోరుతున్నానని సాక్షి పత్రిక తప్పుడు రాతలపై బొమ్మూరు పీఎస్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. తప్పుడు రాతలపై క్షమాపణలు చెప్పాలి లేకుంటే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. తప్పుడు విధానాలు మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడమే జగన్ లక్ష్యమని మండిపడ్డారు. జనాన్ని పోగేస్తే తప్ప తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్ రాలేరని అలానే కేసుల నుంచి బయటపడేందుకే జగన్ అరాచకాలు చేస్తున్నాడని విమర్శించారు.

### ఇకపై వైఎస్సార్సీపీ ఆటలు సాగవు

కోడి కత్తి కేసులో వాస్తవాలు బయటకొస్తాయనే జగన్ కోర్టుకు వెళ్లట్లేదని ఎమ్మెల్యే అన్నారు. విచ్ఛిన్నకర శక్తులకు తాడేపల్లి ప్యాలెస్ కేంద్రబిందువైందని ఇకపై జగన్ సహా వైఎస్సార్సీపీ నేతల ఆటలు సాగవని చెప్పారు. హత్య కేసులో సాక్షులను అనంతబాబు ప్రలోభపెడుతున్నారని సాక్ష్యాలను తారుమారు చేయడం చాలా దారుణమని అన్నారు. సామరస్యంగా ఉన్నప్పుడు చెడగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదని అభివృద్ధి చేసుకుంటూ వెళ్తున్నప్పుడు అడ్డుకోవడం సమంజసమా అని ప్రశ్నించారు. ఏ రంగాల్లో ఏం సాధించామో చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నామని అలానే గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో ఏం చేశారో మీరు చెప్పాలి కదా అని గోరంట్ల బుచ్చయ్యచౌదరి డిమాండ్ చేశారు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని నా వ్యాఖ్యలను వక్రీకరించి సాక్షి పత్రికలో రాస్తున్నారు గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను అనని మాటలను తప్పుగా చూపిస్తున్నారని సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. ఆలయాలు, వ్యక్తులపై దాడులే వైఎస్సార్సీపీ పనిగా పెట్టుకుందని అరాచకాలను చూస్తూ ఊరుకునేది లేదని మండిపడ్డారు. ఎల్లకాలం రౌడీయిజం సాగదని ఇప్పటికీ స్పష్టంగా చెబుతున్నానని చెప్పారు. తాను ఏనాడూ కుల వ్యవస్థను ఉపయోగించుకోలేదని నా వ్యక్తిత్వంతో నేనొచ్చా అందరితో సామరస్యంగా ఉంటున్నానని వివరించారు. జగన్ అరాచక విధానాలపైనే నేను వ్యాఖ్యలు చేశానని వెల్లడించారు.

## వివాదాల్లో జననాయగన్

**చెన్నై :** మిళ రాజకీయాల్లో 'దళపతి' విజయ్ ఎంట్రీ ఒక సంచలనం. వెండితెరపై అప్రతిహత విజయాలతో దూసుకెళ్లిన ఆయన, రాజకీయ రణక్షేత్రంలోకి అడుగుపెట్టగానే అనూహ్యమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలో నాయకులు ప్రజల మధ్య ఉండాలి, కానీ విజయ్ మాత్రం ఇప్పుడు ప్రజా క్షేత్రం కంటే న్యాయస్థానాల చుట్టూనే ఎక్కువగా తిరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. వృత్తిపరమైన వివాదాలు, వ్యక్తిగత కలతలు, రాజకీయ ఆరోపణలు.. ఇలా అన్ని వైపుల నుండి కేసులు ఆయన్ను చుట్టుముట్టాయి. విజయ్ రాజకీయాల్లోకి రాకముందే ఆయన వ్యక్తిగత జీవితంపై రకరకాల పుకార్లు వచ్చాయి. అయితే, అవి కేవలం గాసిప్స్ మాత్రమే కావని, ఆయన భార్య సంగీత విడాకుల కోసం కోర్టు మెట్లెక్కడంతో స్పష్టమైంది. భరణం కింద ఆమె రూ. 300 కోట్లు డిమాండ్ చేస్తుండగా, విజయ్ మాత్రం రూ. 30 కోట్లు ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. నటి త్రిషతో ఉన్న సాన్నిహిత్యంపై వస్తున్న ఆరోపణలు ఈ వివాదాన్ని మరింత రాజేశాయి. ప్రస్తుతం ఈ కేసు జూన్ 15కి వాయిదా పడింది, ఇది విజయ్ ఇమేజ్‌పై కొంత ప్రభావం చూపే అవకాశం ఉంది. రాజకీయంగా విజయ్‌కు ఎదురైన అతిపెద్ద షాక్.. ఎన్నికల అఫిడవిట్. రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న ఆయన, ఒక అఫిడవిట్‌లో రూ. 115 కోట్లు, మరొకటిలో రూ. 220 కోట్లు అని పేర్కొనడం తీవ్ర చర్చకు దారితీసింది.

# కమల్ అమృత్ వాణి-111 శ్లోకం.



ఆత్మనియమసంపన్నో నరో లోకే విరాజతే ।
అనియంత్రితచిత్తస్య జీవితం నిశ్చలమేవ హి ॥తాత్పర్యం.ఆత్మ నియంత్రణ గొప్ప గుణం.నియమంతో జీవించినవాడు ఎదుగుతాడు.అనియంత్రిత మనసు తప్పులకు దారి తీస్తుంది .క్రమశిక్షణ జీవనాన్ని గాడిలో ఉంచుతుంది.నియమం విజయానికి పునాది. ఆత్మనియంత్రణ శక్తిని పెంచుతుంది.అది మనిషిని గొప్పవాడిని చేస్తుంది.నియమమే గౌరవానికి మార్గం.

- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## భక్తీ శ్రద్ధలతో శ్రీ దుర్గమ్మ ఆలయ మండల పూజ.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 22



వేంపల్లెలోని సాయి నగర్లో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో బుధవారం శ్రీ దుర్గమ్మ ఆలయ మండల పూజ ఘనంగా నిర్వహించామని ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు.ఆలయ అర్చకులు విష్ణు స్వామి నేతృత్వంలో పంచామృతాభిషేకం నిర్వహించామన్నారు. అనంతరం మండల పూజల్లో భాగంగా అర్చకులు బ్రహ్మశ్రీ రాయిపెద్ది సుబ్బరామశర్మ నేతృత్వంలో అభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవచనం,నవగ్రహ మండప ఆరాధన,చండీ పారాయణం,చండీ హోమం,గోమాత పూజ,మహా మంగళ హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.ఆలయ వ్యవస్థాపకులు రవికుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణం దుర్గమ్మ నామస్మరణంతో మారుమ్రోగింది.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలదండలతో అలంకరించారు.ప్రతి మంగళవారం సుమంగలి పూజ,ప్రతి శుక్రవారం రాహుకాల పూజలు నిర్వహించానున్నారు.అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సత్తార్ ను పరామర్శించిన తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 22

వేంపల్లి కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, డ్రైవర్ అయిన సత్తార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని మంగళవారం వేంపల్లిలోని తన ఇంటికి వచ్చాడు.ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, వినయ్ బుధవారం వేంపల్లి లో సత్తార్ ను పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు.

- సామాజిక ఆరోగ్య అధికారి వెంకటరత్నం.






వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 22

వేంపల్లి పంచాయతీలోని తాళ్లపల్లి జడ్పీ హైస్కూల్ లో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జడ్పీ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో భాగంగా సామాజిక ఆరోగ్య అధికారి వెంకటరత్నం మాట్లాడుతూ ఇప్పుడు మనం సాధించగలం ఇప్పుడు మనం సాధించాలి, అనే విధానంతో మలేరియా నిర్మూలనే ధ్యేయంగా దోమల పుట్టకుండా దోమల కొట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. దోమలు పుట్టకుండా గుడ్లు లార్వా దర్శలోనే దోమలను నిర్మూలించే విధానాన్ని వివరించారు. ప్రజలు నుండి కాపాడుకునేందుకు దంతర్లు వంటి వాడాలని హెచ్చరించారు. జ్వరం వచ్చినప్పుడు రక్త పరీక్ష మరియు వరం నిర్ధారణ పరీక్ష చేయించి తగు చికిత్స చేసుకోవడం ముఖ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే.అంకయ్య, ఎం పి హెచ్ ఎస్ ( ఎం ) టి. లక్ష్మీదేవి, ఏఎన్ఎం టి. సౌజన్య, ఎంపీహెచ్ఎస్ ( ఎఫ్) పి. నాగ స్వర్ణమ్మ కె. సుజాత టి వి రవికుమార్, ప్రధాన ఉపాధ్యాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తా

- పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన బీటెక్ రవి





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 22

పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి .ఈ సందర్భంగా ప్రజల నుండి పలు సమస్యలను స్వీకరించడం జరిగింది.అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం" అని పేర్కొన్నారు.ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు విని సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకునేలా హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# తూగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదిన సేవ కార్యక్రమాలు

- అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 22: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంధుల ఆశ్రమం నందు ఘనంగా అన్నదాన కార్యక్రమం మధుసూదన్ రెడ్డి తండ్రి తూగుట్ల రామచంద్రారెడ్డి ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్వయంగా ఆశ్రమవాసులకు భోజనాలను వడ్డించారు.తన కుమారుడు ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.తమ అభిమాన నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రియాజ్,శివ,ఫయాజ్,శ్యామ్, నిఖిల్,అక్రమ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రాజకీయ రంగంలో చురుకైన పాత్ర పోషిస్తున్న మధుసూదన్ రెడ్డికి సోషల్ మీడియా వేదికగా మరియు వ్యక్తిగతంగా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పండుగ వాతావరణం లో పదవీ విరమణ కార్యక్రమం

- విద్యాభివృద్ధికి వెంకటనాయుడు సేవలు, వెలకట్టలేనివి





పులివెందుల రూరల్ కదిలించే వార్త ఏప్రిల్ 22

పులివెందుల మండలం అచ్చవెల్లి గ్రామం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంబూరి వెంకట నాయుడు పదవీ విరమణ సందర్భంగా సి. రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత లో పాఠశాల ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర, మధుసూదన్ రెడ్డి ల ఆధ్వర్యం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖదికారి -2 ఎస్. రామానాయుడు , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు ఎమ్ ఈ ఓ మాట్లాడుతూ వెంకట నాయుడు గణితం ఉపాధ్యాయుడుగా, ఎమ్ ఆర్ పి గా తన ఉద్యోగ జీవితం లో 37 సంవత్సరం లపాటు సుధీర్ఘ ప్రయాణం చేసి విద్యార్థుల చైతన్యమునకు ఎనలేని కృషి చేసి అంకిత భావంతో సేవాలందిస్తూ వివాదరహితుడిగా పేరొందాడని చెప్పారు ఇంకా సింహాద్రిపురం, లింగాల మండల విద్యాశాఖధికారులు శ్రీమతి శారదదేవి, రామకృష్ణయ్య, విశ్వనాథరెడ్డి,వెంకట నాయుడు విద్యాభివృద్ధికి చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉపాధ్యాయులు సజ్జల రమణారెడ్డి బండి సుధాకర్ రెడ్డి నారాయణ స్వామి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి,ఏ సి గంగిరెడ్డి ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, మహేశ్వర రెడ్డి దాదాపీర్ లు కూడా వెంకటనాయుడు గురించి మాట్లాడారు. చివర గా పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, సూర్యుడు నాయక్, మధుసూదన్ రెడ్డి, నాగరాజు నాయక్, వల్లి సాహెబ్ శ్రీనివాసులు బాలయ్య, జార్జ్, సరోజవాణి, విజయలక్ష్మి,, మరియు విద్యార్థుల బృందం వెంకటనాయుడు దంపతులను ఘనంగా సన్మానం చేశారు

# రెడ్లపై పెరుగుతున్న అన్యాయం ఖండనీయం

- అశోక్ బాబుకు ఒక న్యాయం..
వెంకట్రామిరెడ్డికి మరో న్యాయమా

- రెడ్డి డెవలప్మెంట్ సొసైటీ ఆగ్రహం

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 22: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని,ఒకే రకమైన సమస్యపై ఇద్దరు వ్యక్తులకు రెండు వేర్వేరు న్యాయాలు అమలు చేయడం దారుణమని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు.ఈ సందర్భంగా సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏపీ యన్ జి ఓ అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించి ఎమ్మెల్సీ పదవి పొందారని గుర్తుచేశారు.కానీ అదే సమయంలో ఉద్యోగుల సమస్యలపై గళమెత్తిన నాయకుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని అసిస్టెంట్ సెక్రటరీ పదవి నుండి డిస్మిస్ చేయడం శుద్ధ కక్ష సాధింపు చర్యేనని ఆయన విమర్శించారు.రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను దాచలేదని హితవు పలికారు.రెడ్లకు గౌరవం,విలువ మరియు సమాన న్యాయం ఇచ్చే ప్రభుత్వాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చిందని రెడ్డి సోదరులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాకర్ల వెంకట్రామిరెడ్డి పై తీసుకున్న డిస్మిస్ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు.



ఉద్యోగ సంఘాల నాయకులపై కక్ష సాధింపు చర్యలు ఆపాలి.అన్ని కమ్యూనిటీలకు సమాన న్యాయం చేకూర్చాలి. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లెక్కల మణికంఠ రెడ్డి,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహిళాలు శక్తివంతంగా ఉంటేనే దేశం బాగుంటుంది

- సైబర్ నేరాలపై దూరంగా ఉండాలి
- పులివెందుల డిఎస్పీ మురళి నాయక్

వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 22

మహిళలు శక్తి వంతంగా ఉంటేనే దేశం బాగుంటుందని అందుకోసమే పోలీస్ శాఖ మహిళాల భద్రత కోసం పాటు పడుతున్నదని పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ పేర్కొన్నారు. కడప పోలీస్ ఆధ్వర్యంలో మహిళ భద్రతపై బుధవారం స్థానిక ఎంఎంఆర్ కళ్యాణమండపంలో మహిళాలకు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహిళాలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని కోరారు. బాలికలకు ఇన్ స్టా గ్రాం ను నమ్మరాదని చెప్పారు. మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, బాలికలపై నేరాలు వంటి సంఘటనలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీసు సహాయం తీసుకోవాలని




సూచించారు. మహిళల రక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు. ప్రాథమిక దశలో బాలికలు తప్పు చేస్తే జీవితం నాశనం అవుతుందని చెప్పారు. సిఐ నర్సింహులు మాట్లాడుతూ అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని చెప్పారు. అలాగే అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని తెలిపారు. పాఠశాలలకు వెళ్లేటప్పుడు అబ్బాయిలు వేధింపులకు గురి చేస్తే వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాలికలు వారి హద్దులో ఉండాలని



కోరారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని కోరారు. సోషల్ మీడియాను నమ్మరాదని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐలు తిరుపాల్ నాయక్, తాయార్ హుస్సేన్, శ్రీనువాసరావు, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మా, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, వెలుగు ఎపిఎం వెంకటేశ్వర్లు, శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

# ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 22

వేంపల్లె మండల ప్రజలను ఆధార్ సేవలు సద్వినిగం చేసుకోవాలని డిజిటల్ అసిస్టెంట్ మల్లికార్జున తెలియజేశారు. ఇటీవల కాలంలో చాలామంది ప్రజలు ఆధార్ కార్డులో కొన్ని సమస్యల మీద ఇబ్బందులకు గురవుతున్నారు, అందువల్ల వేంపల్లె లోని 5వ సచివాలయంలో ఆధార్ సేవలు అందించడం జరుగుతుందని,ఆధార్ సమస్య ఉన్న ప్రజలు ఎవరికైనా 5వ సచివాలయంలో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

# చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప.

## - కాగ్ అక్షింతలతోనైనా కళ్ళు తెరవాలి.

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 22

చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందని,రుణాంధ్రప్రదేశ్ అయిందని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి నిప్పులు చెరిగారు. బుధవారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత వైకాపా పాలనలో 60 నెలల్లో 3,32, 000 కోట్ల రూపాయలు అప్పు చేయగా, ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం 22 నెలల్లోనే మూడు లక్షల 56వేల 655 కోట్ల రూపాయలు అప్పు చేసిందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలు 1,98,564 కోట్ల రూపాయలు కాగా, కార్పొరేషన్ గ్యారెంటీ ల ద్వారా ఒక్క లక్ష పదివేల 704 కోట్ల రూపాయలు కాగా, రాజధాని పేరుతో 47 వేల 387 కోట్ల రూపాయలు చంద్రబాబు ప్రభుత్వం అప్పు చేసిందని తులసిరెడ్డి వివరించారు. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్న సామెతను చంద్రబాబు ప్రభుత్వం గుర్తు చేస్తుందన్నారు.గత వైకాపా ప్రభుత్వం శక్తికి మించి అప్పులు చేసిందని కాగ్ అక్షింతలతోనైనా చంద్రబాబు ప్రభుత్వం కళ్లు తెరవాలని తులసి రెడ్డి హితువు పలికారు. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాగ్ ఇచ్చిన నివేదికను గత మార్చి ఆరో తారీఖున అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని, రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వం లేదని, రాష్ట్ర భవిష్యత్తు అంధకారమని,గడ్డు కాలమని నివేదికలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. 2024 -25 ఆర్థిక సంవత్సరం లో అప్పులకు సంబంధించి బడ్జెట్ అంచనాలు 68743 కోట్లు కాగా సంవత్సరం చివరి నాటికి ప్రత్యక్ష అప్పులు 81 వేల 71 కోట్లు అయ్యాయి. అనగా 16 శాతం పెరిగాయి. అదే సమయంలో మూలధన వ్యయం లో 50 శాతం తగ్గింది. బడ్జెట్ అంచనా రు 32,713 కోట్లు కాగా వాస్తవంగా ఖర్చు చేసింది కేవలం 16,141 కోట్ల రూపాయలు మాత్రమే. కేంద్రం నుంచి గ్రాంట్ తెచ్చుకోవడంలో కూడా చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. 2024 -25 సంవత్సరానికి సంబంధించి రు 30,333 కోట్లు వస్తుందని అంచనా వేయగా కేవలంరు 20188 కోట్లు మాత్రమే కేంద్రం నుండి రాష్ట్రానికి వచ్చింది. అనగా 10145 కోట్ల రూపాయలు తగ్గింది. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం 365 రోజులకు గాను 357 రోజులు ఇప్పటికైనా అప్పుచేసి పప్పుకూడు తినడం మానుకొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయొద్దని తులసి రెడ్డి చంద్రబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# శ్రీ హట్టి మారెమ్మ జాతర లో పాల్గొన్న బిసివి అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ



కదిలించే వార్త మడకశిర ఏప్రిల్ 22 శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని కల్లుమర్రి గ్రామస్థుల ఆత్మీయ పిలుపు మేరకు కల్లుమర్రి గ్రామములో జరుగుతున్న శ్రీ హట్టి మారెమ్మ దేవి జాతర లో గ్రామస్థుల ఆత్మీయ పిలుపు మేరకు పాల్గొన్న రాష్ట్ర బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాబు,ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్, సోమందేపల్లి మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు, రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లపల్లి ఈశ్వర్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ సభ్యులు భిచాగానిపల్లి రామాంజినప్ప, సోమందేపల్లి మండల అధ్యక్షులు మల్లికార్జున బుల్లెట్,కార్యదర్శి మూర్తి,మీడియా ఇంచార్జి శ్రీనివాసులు,పరిగి మండల అధ్యక్షులు నరేష్,నియోజకవర్గ ప్రచార కార్యదర్శి సురేష్,గంగాధర,వెంకటేశులు,గంగాధర్, అంజి, బాబా,భాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోడీని ఉగ్రవాదితో పోల్చడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం.

## - బీజేపీ కిసాన్ మోర్చా కడప జిల్లా అధికార ప్రతినిధి గోవిందు గణేష్



కడప ఏప్రిల్ 22 కదిలించే వార్త

దేశ రాజకీయాల్లో విలువలు, సంస్కారం, బాధ్యత అనే ప్రామాణికాలను పూర్తిగా మరిచిపోయిన కాంగ్రెస్ పార్టీ, తన అసలు స్వరూపాన్ని మళ్లీ బయటపెట్టిందని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోవిందు గణేష్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఈ సందర్భంగా తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూమల్లికార్జున ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఉగ్రవాదితో పోల్చడం అత్యంత సిగ్గుచేటు, బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్య అని ఆయన ఖండించారు. దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధానిపై ఇలాంటి అవమానకర పదజాలం ఉపయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు.గతంలో కూడా ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేసి వాటిని సవరించుకున్న సందర్భాలు ఉన్నాయని గుర్తు చేస్తూ, ఇది కాంగ్రెస్ నాయకత్వంలోని అస్థిరత, అపరిపక్వతకు నిదర్శనమని విమర్శించారు.ఎన్నికల సమయంలో అభివృద్ధి, విధానాలపై చర్చ జరగాల్సినప్పుడు వ్యక్తిగత విమర్శలకు దిగడం కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన దిశ లేదని చూపుతోందన్నారు.ఇదే విధమైన వైఖరి కొనసాగితే ప్రజలు కాంగ్రెస్ పార్టీని మరో రెండు దశాబ్దాలు అధికారానికి దూరంగా ఉంచుతారని హెచ్చరించారు.

# వైసిపి పార్టీ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుంది

## - ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తా

## - రానున్న రోజులు మంచి రోజులు వస్తున్నాయి



అడుగడుగునా వైయస్ జగన్ కి ఘన స్వాగతం





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 22వైసిపి పార్టీ ప్రతి కార్యకర్తకు నాయకునికి అండగా నిలుస్తుందని రానున్న రోజులు మంచి రోజులు మనకు వస్తున్నాయని ప్రతి సమస్యను పరిష్కారం చూపుతానని భరోసా కల్పించగా,వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో అడుగడుగునా నీరాజనం పలికారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందులలో లింగాల మండలంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారంఇప్పట్ల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్ జగన్, అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఇదిలా ఉండగా కడప--పార్నపల్లి రహదారిపై రాజారెడ్డి కాలనీకి చెందిన ప్రజలు జగన్ ను కలిసి తమ సమస్యలను వివరించారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా తమ ఇళ్లను కోల్పోతున్నామని, సరైన పరిహారం అందడం లేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న వైయస్ జగన్, న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అన్యాయం జరగనివ్వమని, వారి పక్షాన ఎప్పుడూ నిలబడతామని స్పష్టం చేశారు.పులివెందుల పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన ఆయన, ప్రజల సమస్యలు, అభిప్రాయాలను స్వయంగా ?? తెలుసుకున్నారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ఇటీవల వివాహం చేసుకున్న వైయస్ఆర్సీపీ నాయకుడు దివంగత పుల్లారెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి -- అమృత రెడ్డి దంపతులను జగన్ ఆశీర్వదించారు. అలాగే అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు వెంకటరామిరెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పలకరించారు.పులివెందుల పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన ఆయన, ప్రజల సమస్యలు, అభిప్రాయాలను స్వయంగా ?? తెలుసుకున్నారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ఇటీవల వివాహం చేసుకున్న వైయస్ఆర్సీపీ నాయకుడు దివంగత పుల్లారెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి -- అమృత రెడ్డి దంపతులను జగన్ ఆశీర్వదించారు. అలాగే అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు వెంకటరామిరెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు, లింగాల మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే క్రమశిక్షణ, నిబద్ధత ఉండాలి

## - డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి

## - పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ఉచిత కోచింగ్ ముగింపు సమావేశం





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 22

పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే క్రమశిక్షణ, నిబద్ధత ఉండాలి అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ ఆఫీసర్ మరియు రామతులసమ్మ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి లు పేర్కొన్నారు.స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే ఈ ఏడాది ప్రభుత్వం నిర్వహిస్తున్న పాలీసెట్,ఏపీఆర్ జేసీ ప్రవేశాలకు పాత సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత కోచింగ్ ముగింపు సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. గత 15 రోజుల పాటు చేపట్టిన 15 నమూనా పరీక్షలలో బాలుర విభాగం లో ప్రతిభ చూపించి ప్రథమ స్థానంలో వేద వ్యాస్ రెడ్డి, ద్వితీయ స్థానం లో గిరీష్ రెడ్డి, తృతీయ స్థానంలో సుఫియాన్ లు నిలవగా... బాలికల విభాగం లో ప్రథమ స్థానం దీపిక, ద్వితీయ స్థానం రూప, తృతీయ స్థానం సలోని లు నిలిచారు. ఈ విద్యార్థులకు డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారి చంద్రశేఖర్ రావ్,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, లింగాల మండల విద్యా శాఖ అధికారి రామక్రిష్ణయ్య, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామసుబ్బారెడ్డి,డాక్టర్ ఓబుల్ రెడ్డి, వెంకటనారాయణ, సుబ్బారెడ్డి,నరేంద్ర గుప్తా,కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శేష మహేశ్వరమ్మ,శ్రీదేవి,విజయానందన్ రెడ్డి, వీర భాస్కర్,శివ గంగాధర్ రెడ్డి, సురేష్ రెడ్డి,సూర్య నారాయణ రెడ్డి,సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా బహుమతులు మరియు ఉపాధ్యాయ బృందం కి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవిలో పేద విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చిన ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకొని క్రమశిక్షణ తో ముందుకు సాగితే ప్రతి విద్యార్థికి విజయం దక్కుతుందని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లిన తర్వాత రాజు లాగా సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మాట్లాడారు. చివరగా నిర్వాహకులు రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ తరహాలో 'గ్రాడ్యుయేషన్ డే'

## - సొంత ఖర్చులతో వేడుకలు నిర్వహించిన ఉపాధ్యాయులు

## - ప్రతిభావంతులకు నగదు బహుమతులు పంపిణీ చేసిన హెచ్ఎం





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 22:

స్థానిక రమణప్ప సత్రం నందలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం 5వ తరగతి విద్యార్థులకు 'గ్రాడ్యుయేషన్ డే' మరియు వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సాధారణంగా ప్రైవేట్ పాఠశాలలకు మాత్రమే పరిమితమయ్యే ఈ సంస్కృతిని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు.5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు తోటి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల ఎంఈఓ-1 చంద్రశేఖర్ రావు, ఎంఈఓ-2 రామానాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని ఉపాధ్యాయుల చొరవతో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.?పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వద్ది వరలక్ష్మి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'టాలెంట్ టెస్ట్' నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు తన సొంత నిధులతో ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున మొత్తం రూ. 7,500 నగదు బహుమతులను అందజేశారు. అలాగే ఎస్ఏ-2 (ఎస్ ఏ-2) పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన వారికి,అత్యధిక హాజరు శాతం ఉన్న పిల్లలకు ఆయా తరగతి ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.పాఠశాల పురోగతి పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు,నృత్యాలు, పాటలు ఆహూతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సూర్యనారాయణ రెడ్డి, సుమాంజలి, శిరీష, ఫారీదా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చివరగా హెచ్ఎం వరలక్ష్మి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు

## - ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 22

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోటి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి,మధు,గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద దస్తగిరి హత్య ను రాజకీయ హత్యగా మార్చే కార్యక్రమం...

**- వైసిపి నాయకులు**

కడప ఏప్రిల్ 22 కదిలించే వార్తపెద్ద దస్తగిరి హత్యకు సంబంధించి రాజకీయ హత్యగా మార్చే కార్యక్రమం చాలా బాధాకరం ఈ హత్య చేసిన వాళ్లకు కఠినంగా శిక్ష పడాలని మాజీ డిప్యూటీ సీఎం కడప నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ బి. అంజాద్ భాషా ,సీఈసీ సభ్యులు కే సురేష్ బాబు ,ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి ,మాజీ మేయర్ పాక సురేష్ ,ఎస్ఈసి సభ్యులు యానాదయ్య అన్నారు. కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం పార్టీ నివాస కార్యాలయం నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద దస్తగిరి హత్య కు సంబంధించి రాజకీయ హత్య గా మార్చే కార్యక్రమం చాలా బాధాకరం.పెద్ద దస్తగిరి ని చంపిన వాళ్లకు కఠినంగా శిక్ష పడాలని కోరుకుంటున్నాం.మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యనందరెడ్డి ని నిందితుని గా చేర్చే ప్రయత్నం చేస్తున్నారు .కడప లో జరిగిన హత్య వ్యక్తిగత సమస్య, దానిలో రాజకీయాలకు సంబంధం లేదు.చనిపోయిన దస్తగిరి వైఎస్సార్సీపీ అభిమాని.పెద్ద దస్తగిరి కి బండి. నిత్యానంద రెడ్డి కి ఎటువంటి వైషమ్యాలు లేవు.చనిపోయిన పెద్ద దస్తగిరి రాబోయే ఎన్నికల్లో బీసీకి రిజర్వ్ అయితే, అతనే అభ్యర్థి.రెండు రోజుల నుంచి దాన్ని రాజకీయం చేయడం మొదలుపెట్టారు.నిన్న మొన్న కూటమి ప్రభుత్వం.రాష్ట్రంలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా వైఎస్ ఆర్ సి పి నాయకుల పై రుద్దుతున్నారు.ఒక పథకం ప్రకారం ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజం చేయాలని చూస్తారు.చంద్రబాబు కుట్ర రాజకీయాలకు ఒక బ్రాండ్ అంబాసిడర్.జగన్ .రాష్ట్రంలో జరిగే హత్యలను రాజకీయాలకు వాడుకోవడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బసవరాజు, మొహమ్మద్ షఫీ, అజ్మతుల్లా ఖాన్, షంషేర్, శ్రీరంజన్ రెడ్డి, కే



బాబు, మాజీ కో ఆప్షన్ సభ్యులు జహీర్, మరియలు, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్, దాసరి శివప్రసాద్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి షిండే రవిచంద్రరావు, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ఇలియాజ్, వెస్ట్ జోన్ మండల అధ్యక్షులు నాగమల్లారెడ్డి, సౌత్ జోన్ మండల అధ్యక్షులు ఐస్క్రీం రవి,నా=ఖజ జిల్లా అధ్యక్షులు జాషువా, జిల్లా మహిళా అధ్యక్షురాలు టి పి వెంకట్ సుబ్బమ్మ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నగర అంగన్వాడి అధ్యక్షురాలు చైతన్య, నగర రైతు విభాగం అధ్యక్షుడు రూక అశోక్ రెడ్డి, మేధావుల విభాగం నగర అధ్యక్షుడు డాక్టర్ అజ్గర్ అలీ ఖాన్, ఐటీ విభాగం నగర అధ్యక్షుడు నందలూరు ఫయాజ్, నగర సోషల్ మీడియా అధ్యక్షులు నిశాంత్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు కంచుపాటి బాబు, నాయకులు సంపత్ కుమార్, వినోద్ కుమార్, ఇబ్రహీం మియా, అజయ్, సలీం సాహెబ్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాల సంస్కృతి వైఎస్ఆర్సిపి వారిదే..

**- కమలాపురం ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి**

కడప ఏప్రిల్ 22 కదిలించే వార్త

హత్య రాజకీయాల సంస్కృతి వైసిపి వారిదే అని కమలాపురం ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి బుధవారం నగరంలోని బిల్డప్ సర్కిల్ వద్ద ఉన్న కొత్త ఎస్టేట్లో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్య రాజకీయాలనేది వైసిపి వారి నర నరాల్లో జీర్ణించుకుని ఉందని నాటి వివేకానంద రెడ్డి హత్య కేసు నుంచి నేటి దస్తగిరి హత్య కేసు వరకు హత్యలు చేసేది వారే సాక్షాలను సాక్షులను తొలగించేది వారే అది నేటికీ రుజువు అయిందని ఆయన తెలిపారు. దస్తగిరి నీ హత్య చేసిన హంతకులు బండి నిత్యానంద రెడ్డి కలిసి నువ్వు చెప్పినట్టే హత్య చేశాము మా డబ్బులు మాకు ఇయ్యి అని కలిసింది నిజం కాదా అందుకు కాల్ డేటా లేదా నిందితులు చెప్పలేదా అని వారు తెలిపారు. ఈ నిత్యానంద రెడ్డి కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డికి అత్యంత సన్నిహితులు కాదా వారి ఆదేశాలు మేరికే ఈ హత్య చేశారని తెలియలేదా. ముందు గంజాయి బ్యాచ్ చిల్లర గలాట వలన ఈ హత్య జరిగిందని వారే ప్రచారం చేసి వారి హత్య గావించబడిన దస్తగిరి ఇంటికి పదే పదే పరామర్శకు వెళ్లలేదా దేశంలో మరి ఎక్కడ ఇలాంటి రాజకీయం జరగలేదని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఐఏఎస్ ఐపిఎస్ ఆఫీసర్లతో మీటింగ్ పెట్టుకుని ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా




పరిపాలన జరగాలని బాధ్యతలు న్యాయం చేయాలని చెప్తున్నారు కాబట్టి ఈ హత్యలు కూడా దోషులు ఎంత పెద్ద తలకాయలు అయినా వారి కఠిన శిక్ష పడాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు

# భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు టిటిడి ఈవో ఎం. రవిచంద్ర

**- పిఏసి-1, ఆస్థాన మండపాల ఆధునీకరణ**

**- శ్రీవారి సేవ వ్యవస్థ బలోపేతం**

**- భక్తుల అభిప్రాయాలతో సేవల మెరుగుదల**

తిరుపతి కదిలించే వార్త 22 ఏప్రిల్ తిరుపతి పరిపాలన భవనంలోశ్రీవారి దర్శనార్థం తిరుమల, తిరుపతికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని టిటిడి ఈవో ఎం. రవిచంద్ర అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు.ప్రతిరోజూ వేలాదిగా వచ్చే భక్తులకు ప్రస్తుత వసతి సదుపాయాలు సరిపోవడం లేదని, వాటిని విస్తరించేందుకు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా తిరుపతిలో వసతి సదుపాయాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో మాడవీధులు, ఆలయ పరిసరాలు మరియు ముఖ్య ప్రదేశాల్లో నిరంతరం నీటి పిచికారీ చేయాలని ఆదేశించారు.భక్తుల నుండి అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా సేవలను మరింత మెరుగుపరచాలని చెప్పారు. అన్ని ఆలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టాలని సూచించారు.తిరుమలలో నెయ్యి నిల్వ ట్యాంకులు, ముడి సరుకుల గోదాముల సామర్థ్యాన్ని పెంచేందుకు కొత్త గోదాములు నిర్మించాలని, పెండింగ్ వ్యర్థాలను త్వరగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఏసి-1, ఆస్థాన మండపాలను ఆధునికీకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.శ్రీవారి సేవ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ఇతర ఆలయాలకు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సిపిఆర్వో డా. టి.రవికి సూచించారు. భవిష్యత్తులో వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, సాఫ్ట్వేర్ నిపుణుల సేవలను వినియోగించుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక



రూపొందించాలని చెప్పారు.ఈ సమావేశంలో టిటిడి కళ్యాణ మండపాల నిర్వహణ, ఎస్వీబీసీ, స్విమ్స్, ఎఫ్ ఎం ఎస్, వసతి గృహాలు, ఎస్ ఎస్ డి, ఎస్ ఈ డీ, శ్రీవాణి దర్శనం టికెట్ల జారీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టిటిడి అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎం.శరత్, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణ, సీఈ శ్రీ టి వి సత్యనారాయణ, అడిషనల్ ఎఫ్.ఏ.సి.ఏ.వో రవిప్రసాద్, ఇంఛార్జి లా ఆఫీసర్ శ్రీ వెంకట సుబ్బానాయుడు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ సరఫరాతోనే పారిశ్రామిక అభివృద్ధి

**- పారిశ్రామికవేత్తలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**- దేశంలోనే తొలిసారి ట్రూ డౌన్ చేశాం, ఇక ట్రూ అప్ అనే మాటే ఉండదు**

**- విద్యుత్ ఛార్జీలను తగ్గించిన తరువాతే సాధారణ ఎన్నికలకు వెళ్తాం**

**- శ్రీసిటీ పారిశ్రామికవేత్తలతో ఇష్టాగోష్టిలో మంత్రి గొట్టిపాటి**

**- రాచెర్ల, తూకివాకంలలో సబ్ స్టేషన్ల ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి**

**- రాయలసీమ జిల్లాల్లో త్వరలో రూ.250 కోట్లతో 65 సబ్ స్టేషన్లు**

**- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

శ్రీకాళహస్తి కదిలించే వార్త 22 ఏప్రిల్

సత్యవేడు. శ్రీకాళహస్తి. నియోజవర్గాలలో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా తోనే పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహించడంతో పాటు వాటికి అవసరమైన సరిపడా విద్యుత్ ను అందిస్తోందని తెలిపారు. ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉమ్మడి చిత్తూరు జిల్లా రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం నాడు ముందుగా సత్యవేడు నియోజకవర్గంలోని రాచెర్ల, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తూకివాకంలో సబ్ స్టేషన్లను ప్రారంభించారు. శ్రీసిటీలో పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తూ, వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాచెర్ల సబ్ స్టేషన్ తో శ్రీసిటీ పారిశ్రామిక ప్రాంతానికి ఇకపై లో ఓల్టేజ్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు ఉండవని స్పష్టం చేశారు. శ్రీసిటీలో పెరుగుతున్న ఉపాధి అవకాశాలకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వ మద్దతు ఉంటుందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో దేశంలోనే ప్రసిద్ధ పారిశ్రామిక హబ్గా శ్రీసిటీ అభివృద్ధి చెందుతుండటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

### 31 దేశాల పారిశ్రామికవేత్తల పెట్టుబడులు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమలు స్థాపించడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని ఇంధన మంత్రి గొట్టిపాటి తెలిపారు. గత రెండేళ్లలో శ్రీసిటీలో వచ్చిన కొత్త పరిశ్రమలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం 31 దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు ఇక్కడ పెట్టుబడులు పెట్టారని, తద్వారా 70 వేల మందికి పైగా ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారన్నారు. రానున్న రోజుల్లో శ్రీసిటీ ద్వారా సుమారు 1.50 లక్షల మందికి ప్రత్యక్షంగానే ఉపాధి లభిస్తుందని మంత్రి వెల్లడించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం విద్యుత్ రాయితీలను ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో దేశంలోనే తొలిసారిగా విద్యుత్ చార్జీలను 'ట్రూ డౌన్' చేశామని గుర్తుచేశారు. ట్రూ అప్ అనేది లేకుండా వచ్చే ఎన్నికలకు ముందే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామన్నారు. ఛార్జీలను తగ్గించే తాము ఎన్నికలకు వెళ్తామన్నారు. విద్యుత్ శాఖ నుంచి ఎలాంటి మద్దతు కావాలన్నా అందిస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. శ్రీసిటీకి కొత్త సబ్ స్టేషన్ కేటాయించడంపై పారిశ్రామికవేత్తలు మంత్రి గొట్టిపాటికి కృతజ్ఞతలు తెలిపారు.

### రూ.165 కోట్లతో రాచెర్లలో 220ల132 సబ్ స్టేషన్..

సత్యవేడు నియోజకవర్గంలోని రాచెర్లలో రూ. 165 కోట్లతో నిర్మించిన 220/132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. 2019లోనే ఈ సబ్ స్టేషన్ ను ప్రారంభించినా... గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆలస్యమైందని ఆయన విమర్శించారు. ఈ సబ్ స్టేషన్ అందుబాటులోకి రావడంతో శ్రీసిటీ, రాచెర్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని పారిశ్రామిక, వ్యాపార, గృహ వినియోగదారులకు లో-ఓల్టేజ్ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందుతుందని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం, రేణిగుంట మండలంలోని తూకివాకంలో రూ.76.89 కోట్లతో నిర్మించిన 132ల33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను కూడా మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించడానికి ఎస్పీడీసీఎల్ పరిధిలో త్వరలోనే 33ల11 కేవీ సామర్థ్యం కలిగిన 65 సబ్ స్టేషన్లను సుమారు రూ.250 కోట్లతో నిర్మించడానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా లో-ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ అందించడానికి రూ. 6 వేల కోట్లతో కొత్త సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

### పునరుత్పాదక విద్యుత్... ఉచిత సోలార్ రూఫ్టాప్ యూనిట్లు.

పీఎం సూర్యఘర్ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 1.30 లక్షల విలువైన 2 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చుతో పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. అలాగే 3 కిలోవాట్ల యూనిట్ కు ఓసీలకు రూ. 78 వేలు సబ్సిడీ ఇస్తుండగా, బీసీలకు



అదనంగా మరో రూ. 20 వేలు కలిపి మొత్తంగా రూ. 98 వేల సబ్సిడీ అందిస్తున్నామన్నారు. తద్వారా పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సహిస్తున్నామన్నారు. బీసీ వినియోగదారులకు సంబంధించిన పీఎం సూర్యఘర్ టెండర్ల ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందని స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు పగటి పూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని, పనులు త్వరలో ప్రారంభం అవుతాయని వివరించారు.

### శ్రీసిటీకి నిరంతరాయ విద్యుత్ సరఫరా

శ్రీసిటీ పరిధిలో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేస్తున్నామని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఌ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వెల్లడించారు. తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం స్థానిక పారిశ్రామిక వినియోగదారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరాపై పారిశ్రామికవేత్తలు వ్యక్తపరచిన అంశాలపై సీఎండి మాట్లాడుతూ శ్రీసిటీకి అంతరాయం లేని విద్యుత్తును సరఫరా చేయడమే ధ్యేయంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. స్థానికంగా ఎదురయ్యే విద్యుత్ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు వీలుగా ఏపీట్రాన్స్కో, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి నెలా మొదటి బుధవారం ఏపీట్రాన్స్కో, ఏపీఎస్పీ డీసీఎల్ అధికారులు, శ్రీసిటి పారిశ్రామిక వినియోగదారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అదే విధంగా మరింత మెరుగైన విద్యుత్ సరఫరాకు అవసరమైన స్విచ్చింగ్ స్టేషన్ లను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, సత్యవేడు టీడీపీ ఇంచార్జ్ కూరపాటి శంకర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఇంజనీర్లు, అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# 25న జామియతుస్సాలి హత్, 28వ వార్షిక సభ ఆలిమా దాయియ అహ్మద్-ఉన్-నిస్సా హాజరు.




కడప ఏప్రిల్ 22 కదిలించే వార్తఈనెల 25న జామియతుస్సాలిహత్, 28వ వార్షిక సభ కడప నగరంలోని అల్మాస్ పేట, వార్తఆఫీసు వెనుక ఉన్న జామియతుస్సాలిహాత్ మైదానంలో నిర్వహిస్తున్నామని, ఈ సభకు ముఖ్యఅతిథిగా ఆలిమా దాయియ అహ్మద్-ఉన్-నిస్సా డైరెక్టర్, మదరసా అల్-హదియాత్ ఫర్ గర్ల్స్, విజయవాడ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో జామియతుస్సాలిహాత్ సంస్థలో జామియతుస్సాలిహాత్ మదరసాలో 22 మంది విద్యార్థినులు ప్రతిభావంతులైన రిదా-ఎ-ఆలమీయా మరియు డిగ్రీ సర్టిఫికేట్లు, మరియు 44 మంది విద్యార్థినులకు డిప్లొమా సర్టిఫికేట్లు అందజేయబడతాయి అని ఆయన తెలియజేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆలిమా దాయియ అహ్మద్-ఉన్-నిస్సా తో పాటు. షేక్ మెహబూబ్ చాంద్ , బి.ఎస్సీ తహసీల్దార్, కడప మండలం, కడప, ఆంధ్రప్రదేశ్ డాక్టర్ సాజియా బేగం సాహెబా హెడ్ ఆఫ్ ది డిపార్టెమెంట్, (ఉర్దూ), ఉమెన్స్ కాలేజ్, కడప,ఆలియా రిజ్వానా సమ్రీన్ సాలిహాతి ప్రధానోపాధ్యాయిని, జామియతుస్సాలిహాత్, కడప,వీరి చేతుల మీద 25వ తేదీ శనివారం సాయంత్రం 4:30 గంటలకు ధృవపత్రాల పంపిణీ మరియు విద్యా ప్రదర్శన ఉంటుందని మహిళలు ఈ ధార్మిక సభలో పాల్గొని జామియతుస్సాలిహాత్ విద్యార్థినీలకు ప్రోత్సహించవలసిందిగా కోరుచున్నాము.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని బి. ఎడ్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి..

**- బి. ఎడ్ కళాశాల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి...**



కడప ఏప్రిల్ 22 కదిలించే వార్త రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టరాజ్యం గా వ్యవహారిస్తున్న బి. ఎడ్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం కడప లోని ఏ ఐ బి ఎస్ యు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బి. ఎడ్ కళాశాలలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబంధనలు ఏ ఒక్కటి పాటించడం లేదు. కళాశాల అనుమతులు ఒకచోట ఉంటే మరొక చోట అడ్మిషన్స్ చేసుకుంటున్నారు. బి. ఎడ్ కళాశాలలో ఒక్క చోట కూడా అధ్యాపకులు లేరు, తరగతి గదులు వుండవు, లైబ్రరీ గాని ఏమి లేకుండా ఆఖరికి కళాశాల పేరు గల బోర్డు కూడా ఉండదు. బిల్డింగ్ లు కూడా లేకుండానే అడ్మిషన్స్ నిర్వహించుకొంటున్నారు. అడ్మిషన్ కు 70 వేల రూపాయలు అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా బయటి రాష్ట్రాలకు అమ్ముకొంటున్నారు. ఇలా పాఠశాల విద్యను చేసే ఈ ఆగడాలను ఆపాలని, తరగతులను నిర్వహించకుండానే పరీక్షలని నిర్వహించడం వైవియు అధికారుల తీరు సరైంది కాదు. తక్షణమే ఆయా కళాశాల పై చర్యలు తీసుకోవాలని, 2026-27 విద్యాసంవత్సరంనకు బి. ఎడ్ అడ్మిషన్స్ అనుమతించకుండా ఆపి, పాఠశాల విద్యను కాపాడాలని మనవి. ఈ కార్యక్రమం లో సతీష్ నాయక్, ఆనంద్, నిత్య, నరేష్, సునీల్, శేషు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లను పరిశుభ్రంగా నిర్వహించాలి.ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 22 ఏప్రిల్

తిరుపతిలోనగరంలోని అన్నా క్యాంటీన్లను పరిశుభ్రంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని స్విమ్స్ కూడలి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను బుధవారం మధ్యాహ్నం ఇంచార్జి కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం తింటున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ అన్నా కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఒక్కొక్కరికి ఒక్క టోకెన్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. అన్నం వృధా చేయకుండా తగినంత తీసుకోవాలని తెలిపారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. ప్రజల నుండి ఎటువంటి పిర్యాదులు అందకుండా జాగ్రత్తగా శుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు. అన్నా కాంటీన్లలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి రెండు ఏసీల బహూకరణ



తిరుపతి రూరల్ కదిలించే వార్త 22 ఏప్రిల్

తిరుపతి రూరల్ లోతిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి రూ. 78,000 విలువైన రెండు ఎయిర్ కండీషనర్ యంత్రాలను హైదరాబాద్కు చెందిన భక్తులు. పూజ కౌశిక్, శ్రీమతి స్వాతి కౌశిక్ బుధవారం సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ ఏఈవో దేవరాజులుకు దాతలు ఏసీలను అందజేశారు. వీటిని ఆలయ పరాకామణి విభాగంలో వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు శిక్ష - లక్షలు జరిమానా

## - తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి

తిరుపతి రూరల్ కదిలించే వార్త 22 ఏప్రిల్

తిరుపతి రూరల్ లోఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి శ్రీ నరసింహమూర్తి బుధవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం (=ూూూఖీ) కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ హెడ్ శ్రీ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 36/2020 కేసులో ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ ఫారెస్ట్ బీట్ అటవీ పరిధిలోని చామల రేంజ్ లో అరెస్టయ్యారు. వీరు తమిళనాడు, విల్లుపురం జిల్లా సాతానూరు గ్రామానికి చెందిన వెల్లి ఇలై రాజా, విల్లుపురం జిల్లా ఎరక్కమ్ పట్టు గ్రామానికి చెందిన పలని స్వామి కాగా వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6 లక్షలు జరిమానా విధించారు తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని



శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ కులశేఖర్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న టాస్క్ ఫోర్స్ దర్యాప్తు అధికారులను, కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాల భద్రతపై సమీక్ష సమావేశం

## - జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్., అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహణ.

- భక్తుల భద్రత, క్యూ లైన్ నిర్వహణ, రద్దీ నియంత్రణపై సమగ్ర సమీక్ష.
- సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణకు ఆదేశాలు.
- ట్రాఫిక్, పార్కింగ్, ఎంట్రీ--ఎగ్జిట్ మార్గాలపై ప్రత్యేక ప్రణాళిక ఫైర్, ఎలక్ట్రికల్ విభాగాల అప్రమత్తతపై స్పష్టమైన సూచనలు.
- అనంతరం క్షేత్రస్థాయిలో దేవాలయ తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ.
- భక్తులందరికీ ఆహ్లాదకరమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు.



తిరుపతి కదిలించే వార్త 22 ఏప్రిల్ తిరుపతిలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు భక్తుల సురక్షిత ఆహ్లాదకర వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ ఏర్పాట్లపై ఈరోజు తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు, అధ్యక్షతన ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం సమావేశంలో జిల్లా ఎస్పీ గారు భక్తుల భద్రతను అత్యున్నత ప్రాధాన్యతగా పరిగణిస్తూ క్యూ లైన్ నిర్వహణ, దర్శన వ్యవస్థ, భక్తుల రద్దీ నియంత్రణపై విస్తృతంగా సమీక్షించారు. ఉత్సవాల సందర్భంగా సీసీ కెమెరాలను సమగ్రంగా ఏర్పాటు చేసి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. అదేవిధంగా డ్రోన్ కెమెరాల సహాయంతో రద్దీ పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా బందోబస్తు మార్పులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, భక్తుల ఎంట్రీ--ఎగ్జిట్ మార్గాలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విఐపీ మరియు సాధారణ భక్తుల కోసం వేర్వేరు మార్గాలను స్పష్టంగా గుర్తించి, సజావుగా అమలు చేయాలని తెలిపారు. అలాగే ఎలక్ట్రికల్, ఫైర్ విభాగాలు పూర్తి అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.సమీక్ష సమావేశం అనంతరం జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా బారికేడ్లు, క్యూ లైన్లు, రద్దీ నియంత్రణ, పార్కింగ్ మరియు ఇతర సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రెహానా ఆత్మహత్యకు కారకుడైన షాజహాన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి.నిందితులను కఠినంగా శిక్షించాలి.

## - ఏపీ మహిళా సమాఖ్య డిమాండ్

కడప ఏప్రిల్ 22 కదిలించే వార్త

ఇటీవల వైవి యూనివర్సిటీ నుండి పీజీ పట్టా పొందిన రెహానా ఆత్మహత్య సంఘటన తీవ్ర విషాదకరం, ఆందోళనకరమని ఈ ఘటనకు కారకుడైన షాజహాన్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కడప నగర కార్యదర్శి వడ్ల భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.బుధవారం కడప మృత్యుంజయ కుంటలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ, యోగి వేమన యూనివర్శిటీలో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేసిన రెహానా, నిశ్చితార్థం జరిగి పెద్దలు కుదిర్చిన పెళ్లిని షాజహాన్ నిరాకరించి మోసం చేయడంతో తీవ్ర మనోవేదనకు గురై కడప పటేల్ రోడ్డు లోని తమ ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు దుర్ఘటనకు దారి తీయడం దారుణమన్నారు.ఈ ఘటన సమాజానికి తీవ్రమైన హెచ్చరికగా భావించాలన్నారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు షాజహాన్‌ను వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపి కఠినంగా శిక్షించాలని, అలాగే ఈ ఘటనలో కుటుంబ సభ్యుల పాత్రపై కూడా సమగ్రంగా విచారణ జరిపి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, మహిళలు మరియు విద్యార్థినులు మానసికంగా ధైర్యంగా ఉండాలని, మోసం లేదా అన్యాయం ఎదురైతే ఆత్మహత్యల వంటి తీవ్ర నిర్ణయాలకు వెళ్లకుండా తమ హక్కుల కోసం న్యాయం కోసం ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాంటి సందర్భాల్లో సమాజం మొత్తం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.బాధితురాలి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం,



పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని, మహిళలపై ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ విలేకర్ల సమావేశంలో మెహెక్, లక్ష్మీప్రియ, భవ్య తదితరులు పాల్గొన్నారు.

# కడప నుంచి మైదుకూరు వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన కడప రీజనల్ చైర్మన్ పూల నాగరాజు

- ప్రయాణికులతో కలిసి ప్రయాణించి వారి అభిప్రాయాలను తెలుసుకున్న పూల నాగరాజు
- కడప ఆర్టీసీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష
- కడప పాత ఆర్టీసీ బస్టాండ్ లో ఆకస్మిక తనిఖీలు





అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :



కడప బస్టాండ్ నుంచి మైదుకూరు వెళ్లే బస్సులో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు ప్రయాణికులతో కలిసి ప్రయాణించారు. బస్సులో ప్రయాణికులతో స్త్రీశక్తి మరియు దివ్యంగశక్తీ పథకం అమలుపై ఫీడ్‌బాక్ తీసుకున్నారు. బస్సులో ప్రయాణికులతో కండక్టర్ డ్రైవర్ ల పనితీరు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కడప నగరంలో నేడు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద గల జోనల్ చైర్మన్ కార్యాలయంలో ఆర్‌టిసి ఈడి రాఘవ కుమార్, ఆర్ఎం గోపాల్ రెడ్డి, మరియు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. స్త్రీశక్తి పథకం మరియు దివ్యాంగశక్తి పథకాల అమలు తీరుపై పూల నాగరాజు సమీక్షించారు. అనంతరం కడప నగరంలోని పాత ఆర్‌టిసి బస్టాండును ఆకస్మిక తనిఖీ చేసి, ప్రయాణికులతో నేరుగా మాట్లాడి వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. అలాగే స్త్రీశక్తి మరియు దివ్యాంగ శక్తి పథకాలపై ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. బస్టాండ్‌లో పూర్తి చేయాల్సిన పనులను త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

# కడప ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజనల్ చైర్మన్ పూల నాగరాజు

- ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులతో ముఖాముఖి నిర్వహించిన రీజనల్ చైర్మన్
- ప్రయాణికులకు అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన పూల నాగరాజు





అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :

కడప జిల్లా పర్యటనలో భాగంగా కడప నగరంలోని ఆర్టిసి గ్యారేజ్, డిపో మేనేజర్ కార్యాలయాలను కడప ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ పూల నాగరాజు గారు పరిశీలించారు. నూతనంగా నిర్మించిన గ్యారేజ్, మేనేజర్ కార్యాలయాలను వీక్షించారు. అనంతరం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని పూల నాగరాజు తెలిపారు. కడప పరిధిలో బస్సులు ఎక్కువగా బ్రేక్ డౌన్ అవుతున్నాయని, వాటికి సంబంధించిన కారణాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యకు పరిష్కారాలను కార్మికులకు సూచించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను పూల నాగరాజు ఆదేశించారు. అనంతరం ఆర్టిసి గ్యారేజ్ ఆవరణలో వేసిన నూతన సిసి రోడ్డును పరిశీలించారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేకంగా చొరవ చూపాలి

- రైతులు ఏళ్ల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు
- అధికారులకు సూచించిన ధర్మవరం టీడీపీ ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్
- రామగిరిలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం..ప్రజల నుంచి అర్జీల స్వీకరణ
- రైతులతో నేరుగా సమస్యలు అడిగి తెలుసుకున్న జేసీ మౌర్య భరద్వాజ్





రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :



దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని.. వాటి పరిష్కారంలో ప్రత్యేకంగా చొరవ చూపాలని రెవెన్యూ అధికారులకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ మౌర భరద్వాజ్ తో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాలకు సంబంధించి నిర్వహించిన ఈ రెవెన్యూ క్లీనిక్ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. పరిటాల శ్రీరామ్ తో పాటు జాయింట్ కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని శ్రీరామ్ జాయింట్ కలెక్టర్ ని కోరగా.. ఆయన ఆ దిశగా ఆదేశాలు జారీ చేశారు. మరికొన్ని సమస్యలకు నిర్దేశిత సమయంలో పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. రామగిరి నుంచి 100, కనగానపల్లి నుంచి 40, చెన్నేకొత్తపల్లి నుంచి 14అర్జీలు ఈ కార్యక్రమంలో స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ భూసమస్యలపై ఎంతో మంది రైతులు సుదీర్ఘ కాలం పాటు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఇందులో కొందరు అధికారులు సరిగా పట్టించుకోకపోవడం ఒక కారణమైతే.. మరికొన్ని చోట్ల రైతులు పంతానికి పోవడం మరో సమస్యగా ఉందన్నారు. కేవలం కొంత భూమి విషయంలో ఏర్పడిన వివాదానికి మొత్తం భూమిని సాగు చేయకుండా వదిలేసిన సంఘటనలు కూడా చూస్తున్నామన్నారు. కొంత మేర రాజీ మార్గంలో వెళ్తే.. చాలా సమస్యలకు పరిష్కారం ఉంటుందన్నారు. మరికొన్నింటికి రీ సర్వే చేయాల్సిన అవసరం ఉందని.. అధికారుల పరంగా చర్యలు తీసుకోవాల్సినవి ఉన్నాయని.. అందుకే ప్రభుత్వం రెవెన్యూ క్లీనిక్ లను ఏర్పాటు చేసిందన్నారు. ఇక్కడికి వచ్చిన అర్జీలకు కచ్చితమైన పరిష్కారం చూపిస్తారని.. అలా చూపని పక్షంలో ఎందుకు సమస్య పెండింగ్ లో ఉందన్నది కూడా వివరణ ఇస్తారని స్పష్టం చేశారు. భూ సమస్యలు లేకుండా చేయాలనే మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని శ్రీరామ్ అన్నారు.

# హెడ్ పోస్టాఫీసులో పార్సిల్ ప్యాకేజింగ్ యూనిట్ ప్రారంభం

- అనంతపురం హెడ్ పోస్టాఫీసులో పార్సిల్ ప్యాకేజింగ్ యూనిట్ ప్రారంభం
- ప్రజల సౌకర్యార్థం ఆధునిక పార్సిల్ ప్యాకేజింగ్ సేవలు అందుబాటులోకి







**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :**
అనంతపురం టౌన్, ఏప్రిల్ 22:ప్రజలకు మరింత భద్రతాయుతమైన మరియు సౌకర్యవంతమైన పార్సిల్ సేవలను అందించేందుకు అనంతపురం హెడ్ పోస్టాఫీసులో ప్రత్యేక పార్సిల్ ప్యాకేజింగ్ యూనిట్ ను ప్రారంభించినట్లు అనంతపురం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ శ్రీ కె. అమర్‌నాథ్ తెలిపారు. 22.04.2026 న అనంతపురం హెడ్ పోస్టాఫీసులో ఈ యూనిట్‌ను శ్రీ కె. అమర్‌నాథ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పంపించే పార్సిళ్లకు నాణ్యమైన ప్యాకేజింగ్ మెటీరియల్, బబుల్ ర్యాపింగ్, సేఫ్ అండ్ సెక్యూర్ సీలింగ్ వంటి ఆధునిక సదుపాయాలతో పార్సిళ్లను సురక్షితంగా ప్యాక్ చేసి దేశంలోని అన్ని రాష్ట్రాలకు మాత్రమే కాకుండా విదేశీ దేశాలకు కూడా భద్రంగా పంపించే సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.ప్రత్యేకించి విద్యార్థుల వేసవి సెలవుల సమయంలో హాస్టళ్లలో లేదా అద్దె గదుల్లో ఉన్న వారి వస్తువులను సురక్షితంగా స్వగృహాలకు పంపించేందుకు అనంతపురం హెడ్ పోస్టాఫీసులో ప్రత్యేకంగా పార్సిల్ ప్యాకేజింగ్ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు పోస్టాఫీస్ ద్వారా పంపించే పార్సిల్ మరియు స్పీడ్‌పోస్ట్ పార్సిళ్లపై 10 శాతం రాయితీ కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా డాక్ సేవా (ఋుసోవఋు) యాప్ ద్వారా బుకింగ్ చేసిన వినియోగదారులకు పోస్టుమెన్ సిబ్బంది ద్వారా ఇంటి వద్ద నుంచే పార్సిళ్ల పికప్ సదుపాయం కూడా అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.ఎంఎస్‌ఎంఈలు, చిన్న తరహా పరిశ్రమలు, స్వయం సహాయక సంఘాలు (౧ు+ం) తయారు చేస్తున్న ఉత్పత్తులను కూడా ఈ కార్యాలయంలో నాణ్యమైన ప్యాకేజింగ్ చేసి విదేశాలకు పంపించేందుకు భారత తపాలా శాఖ అందిస్తున్న డాక్ ఘర్ నిర్యాత్ కేంద్ర (ఐచీఖ) సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో విదేశీ పార్సిల్ సేవలు అందుబాటులో ఉండటంతో పాటు, కస్టమ్స్ సంబంధిత సందేహాల పరిష్కారం కోసం ఇండియా పోస్ట్ ప్రత్యేకంగా అందిస్తున్న డెడికేటెడ్ వెబ్ పోర్టల్ లాగిన్ సౌకర్యం ద్వారా ఎగుమతిదారులకు సహాయం అందుతుందని వివరించారు.ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకొని భారత తపాలా శాఖ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ అమర్‌నాథ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అనంతపురం హెడ్ పోస్టాఫీస్ పోస్టుమాస్టర్ శ్రీ వి. శంకరయ్య, బీడీఎంఈ శ్రీ జె. రామ్ మోహన్ రెడ్డి మరియు అనంతపురం హెడ్ పోస్టాఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం, పోలీసుశాఖలు పెద్దపీట

- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS





**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :** అనంతపురంలో మహిళలు, చిన్నారుల భద్రతపై క్షుణ్ణంగా అవగాహన చేసిన జిల్లా ఎస్పీ అనంతపురంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు మహిళలు మరియు చిన్నారుల భద్రతపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై, సమాజంలో పెరుగుతున్న వివిధ నేరాల నేపథ్యంలో మహిళలు, పిల్లలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు సదస్సులో భాగంగా ఎస్పీ మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కీలక సేవలను పరిచయం చేశారు. ముఖ్యంగా శక్తి యాప్ మరియు స్త్రీ రక్ష పోర్టల్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని వివరించారు. ఈ యాప్‌లు మహిళలకు రక్షణగా నిలుస్తాయని, ప్రతి మహిళ వీటిని వినియోగించుకోవాలని సూచించారు అదేవిధంగా... బాల్య వివాహాల దుష్ప్రభావాలు మరియు పోక్సో చట్టం (౧ూజూ౧ూ౨ూ౫) గురించి సవివరంగా అవగాహన కల్పించారు. చిన్నారులపై జరిగే నేరాలకు ఈ చట్టం కఠినంగా అమలవుతుందని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు, ఓటిపి మోసాలు వంటి అంశాలపై కూడా ఎస్పీ వివరించారు. గత ఏడాది జిల్లాలో అన్ని రకాల చోరీలలో రూ. 5 కోట్లు సొత్తులు పోగొట్టుకోగా, అదే సైబర్ నేరాలలో రూ. 61 కోట్లు పోగొట్టుకోవడం చూస్తే సైబర్ నేరస్తుల మోసాలు ఎంత ప్రమాదకరమో అవగతమౌతోందన్నారుఅనుమానాస్పద కాల్స్ మెసేజ్‌లు మరియు యాప్‌లకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు జిల్లా స్థాయిలో మహిళలపై నేరాల పరిస్థితిపై గణాంకాలను వెల్లడిస్తూ, 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో "క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్" కేసులు సుమారు 10 శాతం తగ్గినట్లు తెలిపారు. ఇది పోలీసుల కృషితో పాటు ప్రజలలో పెరిగిన అవగాహన ఫలితమని ఆయన పేర్కొన్నారు గంజాయి, తదితర మాదక ద్రవ్యాల కట్టడికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా, సాగు లు సమాచారం తెలిస్తే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు చేరవేయాలన్నారు. ఈకార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మజ, మహిళా అడ్వకేట్ శశికళ మరియు నగరంలోని పలు కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత - జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

- కలెక్టర్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు

**పుట్టపర్తి కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :**
పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో 'సర్క్యులర్ ఎకానమీ కమిటీ' సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది.జిల్లాలో వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ పాలసీలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.వ్యర్థాలను తిరిగి వినియోగయోగ్యమైన ఉత్పత్తులుగా మార్చే ఆధునిక సాంకేతిక విధానాలపై పలువురు వ్యాపారవేత్తలు తమ ప్రెజెంటేషన్లను అందించారు.జిల్లాలో రీసైక్లింగ్ పరిశ్రమల స్థాపనకు ఆసక్తి ఉన్నవారు, తమ ప్రాజెక్టు ప్రతిపాదనలను స్థిర ఆస్తుల వివరాలతో సహా సమగ్రంగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా వ్యర్థాల నిర్వహణ మరియు పునర్వినియోగంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో వీ/o. 3= రీసైక్లర్స్ ప్రతినిధి శ్రీ ఆదిల్, మోహన్ నాయక్, మరియు వీ/o. ఖఫ్రీ= పవర్ ప్రతినిధి అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటు, వాటి పనితీరు మరియు ప్రభుత్వ నిబంధనల అమలుపై కలెక్టర్ తో వీరు చర్చలు జరిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజు,(GM, DIC), ఎమ్. శశికల ఈఈ, ఏపీపీసీబీ,డిపిఓ సమత, పర్యావరణ ఇంజనీర్ (APPCB) మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# మలేరియా పై అవగాహన కల్పించాలి..

- జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :**
క్షేత్రస్థాయిలో మలేరియా నియంత్రణకు చేపట్టవలసిన చర్యల గురించి ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్ హాల్ నందు ఈనెల25నజరగనున్న ప్రపంచమలేరియా దినోత్సవం సందర్భముగా ఆ శాఖఆధ్వర్యంలోరూపొందించిన పోస్టర్ బ్యానర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా మలేరియా నియంత్రణకొరకుచేపట్టవలసిన చర్యల గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించవలెనని జిల్లా కలెక్టర్ సూచించారు. మలేరియా నియంత్రణకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖతో పాటు విద్యా , స్త్రీ,శిశు సంక్షేమశాఖ మునిసిపల్, పంచాయతీ రాజ్ శాఖల సహకారంతో ఆయా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ బృందం ద్వారా ప్రత్యేకసమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, సూపర్వైజరి సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఫ్రైడే డ్రై డే మరియు విక్టర్ కంట్రోల్ హైజిన్ గురించి వాటిని అనుసరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులతో కలిసి ర్యాలీలు, మేళాలు, జానపద కళా నృత్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో మలేరియా నియంత్రణ గురించి విస్తృతమైన అవగాహన కల్పించడం ద్వారా కీటక జనిత వ్యాధుల ఉధృతిని తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి నోడల్ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి, క్షయ మరియు లెప్రసీ ప్రోగ్రాం డాక్టర్ గంగాధర్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సూపర్వైజర్లు నూర్ భాషా శ్రీధర్ మూర్తి రమేష్ బాబు పాల్గొన్నారు.




# జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు






అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 : ఈ కార్యక్రమాలలో ఆయా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని ప్రజలకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల భద్రతలో భాగంగా శక్తియాప్ , స్త్రీరక్ష పోర్టలు సేవలు మరియు రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కట్టడి వంటి విషయాలపై వివరణాత్మకంగా చర్చించారు. ప్రజలు అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో జీవించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## అనంతపురం డిటిసిలో SCTPC లకు ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు ... నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS

- శిక్షణ పొందుతున్న 101 మంది స్టైఫెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు గత 4 రోజులుగా ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :
అనంతపురం జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో స్టైఫండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు (౧ాజూజ) ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు 4 రోజులుగా జరుగుతున్నాయి. డిటిసి లో శిక్షణ పొందుతున్న మొత్తం 101 మంది ట్రైనీలు ఈ పరీక్షలకు హాజరయ్యారు. జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఞూా బుధవారం స్వయంగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. గత శనివారం నుండీ Police Administration and Documentation, Personality Development, Criminal Laws -- I (BNS & BSA)Criminal Laws -- II (BNSS & SLL) చివరగా Basic Computersఅంశాలపై పారదర్శకంగా పరీక్షలు జరుగుతున్నాయి. జిల్లా ఎస్పీ తో పాటు ట్రైనింగ్స్ విభాగం డీఎస్పీ వెంకటేష్, డిటిసి డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి ఉన్నారు.

## అనంతపురం పోలీస్ కాంప్లెక్స్ లోని పాత భవనం అద్దెకు ఇవ్వబడును

- ఆసక్తికల వారు ఈనెల 27 వ తేదీలోపు వివరాలు పంపాలని సూచన

- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 : అనంతపురం పోలీస్ కాంప్లెక్స్ లోని విస్తీర్ణం 70ఞ120 అడుగుల కల పాత భవనం (పాత పి.సి.ఆర్) అద్దెకు ఇవ్వబడునని... ఆసక్తికల వారు ఈనెల 27 వ తేదీలోపు నిర్వహించతలపెట్టిన వ్యాపారం వివరాలు, అడ్వాన్స్ రుసుము, అద్దె మరియు రవారి యొక్క అడ్రస్, తదితర వివరాలు అనంతపురం Addl. Supdt. of Police, (AR) ఆఫీస్, జిల్లా పోలీస్ కార్యాలయంకు పంపాలని ఆయన తెలియజేశారు.

## పరిశ్రమల అనుమతుల్లో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'



పుట్టపర్తి కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లాలో పరిశ్రమల స్థాపన, నిర్వహణకు ఇచ్చే జుజు (?పన అనుమతి), జూ (నిర్వహణ అనుమతి) ప్రక్రియలను రాష్ట్ర ప్రభుత్వం సరళీకరించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శ్రీ శ్యామ్ ప్రసాద్, మరియు కాలుష్య నియంత్రణ మండలి జుజు శ్రీమతి శశికళ కీలక వివరాలను వెల్లడించారు.పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ సింగిల్ విండో వ్యవస్థ ద్వారా దరఖాస్తుల స్థితిని పారదర్శకంగా తెలుసుకోవచ్చు.పరిశ్రమల తీవ్రతను బట్టి రెడ్, ఆరెంజ్, గ్రీన్, వైట్ కేటగిరీలుగా విభజించి వేగంగా అనుమతులు జారీ. అర్హత ఉన్న పరిశ్రమలకు స్వయంచాలక పునరుద్ధరణ సౌకర్యం కల్పించడమైనది. నిర్ణీత గడువులోనే అనుమతుల ప్రక్రియ పూర్తి.అనుమతుల ప్రక్రియ మరింత వేగవంతం కావడానికి పారిశ్రామికవేత్తలు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

1. దరఖాస్తు సమయంలోనే నిర్ణీత ఫీజులను వెంటనే చెల్లించాలి.
2. అవసరమైన అన్ని ధ్రువపత్రాలను (Documents) పూర్తిస్థాయిలో జత చేయాలి.
3. నిబంధనల అనుసరణ నివేదికలను (Compliance Reports) సకాలంలో సమర్పించాలి.
4. దరఖాస్తు చేసిన తర్వాత పదే పదే మార్పులు (Changeo) చేయకుండా చూసుకోవాలి.

# ప్రతి నీటి చుక్కను సంరక్షించాలి

....జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

- ధరిత్రి దినోత్సవం సందర్భంగా 'జలధార- జలహారతి' కార్యక్రమం...














**పుట్టపర్తి కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :**



పుట్టపర్తి లోని సాయి ఆరామం నందు ప్రతి నీటి చుక్కను సంరక్షించడం ద్వారానే భూమాతను కాపాడుకోగలమని, మనం నీటిని పొదుపు చేస్తే ఆ నీరే మనల్ని కాపాడుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా జిల్లా ఎన్జీవోల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన లి'జలధార- జలహారతి' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రైతులు వ్యవసాయ చెరువులు, ఇంకుడు ట్యాంకులు నిర్మించుకుని భూగర్భ జలాలను పెంపొందించుకోవాలి.నీటి భద్రతలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిన గొల్లపల్లి తండ, గండ్లపెంట గ్రామాలను, పర్యావరణ పునరుజ్జీవనం చేపట్టిన టింబక్టు కలెక్టివ్ 'కల్పవల్లి' ప్రయోగాన్ని ఆయన అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వ లి100 రోజుల 'జలధార- జలహారతి'లి కార్యక్రమం కింద గ్రామాల్లో నీటి సంరక్షణ పనులను తక్షణమే చేపడతామని, రైతులు తమ గ్రామాల్లో అవసరమైన పనులను రైతు సేవా కేంద్రాల ద్వారా అధికారులకు తెలపాలని కోరారు. ఇళ్ల వద్ద గ్రే వాటర్ కోసం ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.యాక్సియన్ ఫ్రాటర్నా డైరెక్టర్ వై.వి. మల్లారెడ్డి మాట్లాడుతూ రిడ్జ్ టు వ్యాలీ విధానం ద్వారా నీటి సంరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది స్వచ్ఛంద సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేసి నీటి సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించాయి. సభలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రైతులను కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఎంఎ పిడి,విజయ్ ప్రసాద్,ఉద్యానవన అధికారి చంద్రశేఖర్,డిఎఒ కృష్ణయ్య,నీటిపారుదల అధికారి గురుమూర్తి,మార్కెటింగ్ ఎడి హాఫిజుల్లా, APMIP అధికారి సుదర్శన్,ఫిషరిష్ ఎడి చంద్ర శేఖర్ రెడ్డి , బబ్లూ గంగూలీ, సి. భానుజ, బక్తర్ వలి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మ్యుటేషన్, పిజిఆర్ఎస్ దరఖాస్తులను నిర్ణీత కాలంలో పరిష్కరించాలి

- : వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :**

– మ్యుటేషన్, పిజిఆర్ఎస్, ఏపీ సేవా / మీ సేవా ద్వారా వచ్చిన దరఖాస్తులను నిర్ణీత కాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పిజిఆర్ఎస్ దరఖాస్తులు, మ్యుటేషన్ దరఖాస్తులు, చుక్కల భూములు, సెక్షన్ 22ఏ భూములు, ఇంటి పట్టాల దరఖాస్తులు, పట్టాదారు పాస్ పుస్తకముల పంపిణీ, రీసర్వే ప్రక్రియ, ఆర్ఓఆర, ఎఫ్ లైన్ పిటిషన్ ల మీద ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ గురించి, ఎల్పీజి గ్యాస్ పంపిణీ, నూతన రేషన్ కార్డు దరఖాస్తులు, నిత్యావసర వస్తువుల సరఫరాపై రెవెన్యూ డివిజన్ అధికారులు, తహశీల్దార్లు, పౌర సరఫరాల ఉప తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, రీసర్వే ఉప తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.– ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు, తహశీల్దార్లు మ్యుటేషన్ దరఖాస్తులు, పిజిఆర్ఎస్ దరఖాస్తులు మరియు ఏపీ సేవా / మీ సేవా ద్వారా వచ్చిన అభ్యర్థనలను ప్రతి రోజు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షలు నిర్వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. సెక్షన్ 22ఏ భూములు, చుక్కల భూములకు సంబంధించిన ప్రతిపాదనలు నిర్ణీత సమయంలో తయారుచేసి వాటిని జిల్లా కలెక్టర్ వారి ఆమోదము కోసం త్వరితగతిన పంపాలని సూచించారు. రీసర్వేలో జరుగుచున్న పనులను ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రభుత్వము సూచించిన లక్ష్యాల మేరకు వాటిని పూర్తిచేయాలని ఆదేశించారు. రీసర్వే ఫేస్ ఫోర్ లో భాగంగా ప్రభుత్వం వారు గ్రౌండ్ ట్రూథింగ్ పనులకు సంబంధించి మొబైల్ అప్లికేషన్ ఇవ్వడం జరిగిందని, సంబంధిత రైతులు సర్వే పనులు చేయునప్పుడు హాజరయ్యేటట్లు సమాచారం ఇచ్చి వారితో ఈకేవైసీ పూర్తి చేయాలన్నారు. పౌరసరఫరాలకు సంబంధించి ఇరాన్ యుద్ధము వలన కలిగిన గ్యాస్ సరఫరా అంతరాయం వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ సరఫరా చేయడం జరుగుతుందని, అలాగే అక్రమ నిలువలు కలిగి ఉన్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలోని పౌరసరఫరాల ఉప తహసీల్దార్లందరూ వారి మండలంలో ఉన్న గ్యాస్ ఏజెన్సీలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని



ఆదేశించారు.– పట్టాదారు పాస్ పుస్తకముల పంపిణీ సంబంధించి డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకముల ప్రింట్ తీసుకొని వాటిని సంబంధిత రైతులకు చూపించి వాటిలో ఏమైనా సవరణలు ఉంటే వాటిని నోటు చేసుకొని కరెక్షన్ మాడ్యూల్ ద్వారా వాటిని సవరించి ఖచ్చితమైన పట్టాదారు పాస్ పుస్తకములు మాత్రమే రైతులకు పంపిణీ చేయాలన్నారు. పాస్ పుస్తకములు పంపిణీ చేయునప్పుడు సంబంధించిన రైతులతో ఈకేవైసి తప్పకుండా చేయించాలని, ఇది నిరంతర ప్రక్రియ అని, ప్రతి నెల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియలో ఏమైనా తప్పులు జరిగినచో సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బంది మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, కెఆర్పిసి డిప్యూటీ కలెక్టర్ అఖిల, జిల్లా సర్వే మరియు సెటిల్మెంట్ అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొన్న కళాశాల విద్యార్థులు..

- : పర్యవేక్షణ చేసిన ఆర్ఐఓ వెంకటరమణ నాయక్

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :** – భారతదేశ జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు ప్రభుత్వం సూచించిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) కార్యక్రమంలో పాల్గొనబోతున్న ప్రజలు స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చాలా సులభంగా చేసుకోవచ్చు. ఇందులోభాగంగా బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులు, కేజీబీవీ విద్యార్థులు ౖజూం://ంవ.ఎవఅంబం.ౖశీజ.ఱఅ వెబ్సైట్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవడం, తమ పేరుతో సహా సంబంధిత అంశాలను పొందుపరచడం చేశారు.– జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులు, కేజీబీవీ విద్యార్థులు పెద్దఎత్తున స్వీయ గణన చేసుకునేలా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ చర్యలు తీసుకుని పర్యవేక్షణ చేశారు. ఆర్ఐఓ కార్యాలయం అధికారులు, సిబ్బంది, జూనియర్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు స్వీయ గణన చేసుకున్నారు. మొట్టమొదటిసారిగా సెన్సెస్ 2027 కార్యక్రమంలో డిజిటల్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టగా, సెల్ఫ్ ఎన్యుమరేషన్ అతి సులభంగా https://se.census.gov.in వెబ్సైట్ లో పౌరులందరూ నమోదు చేసుకోవచ్చు.

## మాతృ , శిశు మరణాల పై నిర్లక్ష్యం వద్దు...

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :

జిల్లాలో ఎక్కడ కూడా మాతృ శిశు మరణాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని వాటిపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లాకలెక్టర్ ఓ.ఆనంద్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యఆరోగ్యశాఖఆధ్వర్యంలో మాతృ మరణాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరణాలు సంభవించకుండా ప్రజల ప్రాణాల రక్షణ కోసం వైద్యాధికారులు, సిబ్బంది తగినంతగా కృషి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో తాడిపత్రి మరియు గుంతకల్ ప్రాంతాలకు చెందిన ఇద్దరు గర్భిణీ మాతృ మరణాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్య అధికారులతో నివేదిక వివరాలనువిచారణరూపంలోఅడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరణాల విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. ప్రసవ సమయ కాలంలో ఖచ్చితంగా డ్యూటీ డాక్టర్ డెలివరీ చేయాలని ఆదేశించారు. ప్రతి తల్లి ,ప్రతి శిశువు ప్రాణం ఎంతో విలువైనదని బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు. ప్రసవాలన్నీ ప్రభుత్వ లేదా అధికృత ఆసుపత్రిలోనే జరిగేలా చూడాలని తద్వారా మరణాలు తగ్గించవచ్చునని కలెక్టర్ సూచించారు. అంతేగాక మాతా శిశు మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు సిబ్బంది అత్యవసర ప్రసూతి వైద్య సేవలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.అలాగే కేసులు వచ్చినప్పుడు జియోగ్రాఫిక్ ఫోటో తప్పనిసరిగా డిఎంహెచ్వో కు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మాతృ మరణాలు మరియు శిశు మరణాలకు ప్రధాన కారణాలను గుర్తించాలన్నారు రక్తం లేకపోవడం లేదా రక్త పోటు సకాలంలో ఆసుపత్రికి చేరకపోవడం మరియు నెలలు నిండకుండా పుట్టడం వంటివి హై రిస్క్ కేసులు పై ప్రత్యేక దృష్టిని సారించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య విధుల్లో నిర్లక్ష్యం చేసినట్లు రుజువైతే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలోనే ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గర్భిణీలకు ఆరోగ్య సూత్రాలను తెలియజేస్తూ వారు మందులు సక్రమంగా మింగే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆయా ఆసుపత్రులలో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారిశుద్ధ్య పనుల కొరకు ఆయా పంచాయతీల ద్వారా సహకారం తీసుకోవాలన్నారు.జిల్లాలో గర్భ క్షయ ముఖ ద్వారా క్యాన్సర్ కు కారణమైన వైరస్ నివారణకు హెచ్ పి వి వ్యాక్సిన్ ను 14 ఏళ్ల బాలికలకు ఎక్కువగా ఇవ్వాలన్నారు.ప్రస్తుత కాలంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు అధికమైతున్న తరుణంలో ప్రజలు వడదెబ్బ నివారణ పై అప్రమత్తం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డిఎంహెచ్ఓ డా. శ్రీనివాసులు రెడ్డి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ సెల్వం రాజ్, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.గంగాధర్ రెడ్డి, డా. శ్రీదేవి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆదాయం పెంచే దిశగా కృషి చేయాలి..

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

- వివిధ ప్రాథమిక రంగాల అధికారుల సమీక్షా సమావేశం లో వెల్లడి.





అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 22 :రైతు ఆదాయం పెంచే దిశగా ప్రాథమిక రంగాల శాఖలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ ప్రాథమిక రంగాల శాఖ అధికారులతో సమీక్షా సమా వేశంనిర్వహించిపలుసూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలబలోపే ఎతం చేయడానికివ్యవసాయమరియుఅనుబంధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గతంలో జరిగిన ప్రైమరీ సెక్టర్ సమావేశంలో చర్చించినఅంశాలునిర్ణయాలపై సమీక్షించడంతోపాటు ప్రస్తుతప్రగతిగురించిసంబంధిత శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడు తూజిల్లాలోవ్యవసాయఅనుబంధరంగాలుసమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా పశుసంపద అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి రైతుల ఆదాయం పెంచేలా చూడాలన్నారు .ఎరువుల విక్రయాలు ధరలపై అధికారులుతరచూపర్యవేక్షించాలని అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సి సి ఆర్ సి కార్డ్స్ పొందిన కౌలు రైతులకు 2026-27 సంవత్సరంనకు సంబంధించిపంటఋణాలను ఇచ్చే విధంగా అన్ని బ్యాంక్ శాఖలు చర్యలుతీసుకోవాలని ఎల్ డి యం ను ఆదేశించడం సూచించారు.జిల్లాలో సాగుతున్న పంటల అనుగుణంగా మాత్రమే ఎరువులువాడేవిధంగాచర్యలు తీసుకోవాలని అవసరం మేరకు పంటల విధానాన్నిమార్పు చేసి అధికారం వచ్చే దిశగా జిల్లా వ్యవసాయ అధికారి కృషి చేయాలని ఆదేశించారు.అలాగే జిల్లాలోపి ఎం.డి.ఎస్.మరియు ఆఫ్ మూన్ మోడల్ పద్ధతిలో అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసే విధంగా ప్రణాళికలు తయారు చేసి వ్యవసాయ శాఖ,ఉద్యానవన అధికారులు మరియు ఏపీ సీయన్ ఎఫ్ అధికారులు సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు.దీని ద్వారా రాబోయే రోజుల్లో కరవువలనరైతులునష్టపోకుండా దిగుబడి సాధించడానికి అవకాశం ఉందని అలాగే జల ధార జల హారతి కింద చేపట్టే పనులద్వారాభూగర్భజలాలు పెరిగిన చోట అధిక నీటిని వినియోగించే వరి మరియు మొక్కజొన్న పంటలు బదులుగా ఉద్యానవన పంటలు డ్రిప్ కింద సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో డ్రిప్పు కింద అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసే విధంగా రాయితీపై డ్రిప్ పరికరాలు ఇవ్వడానికి ప్రణాళికలు తయారు చేసుకుని వాటిని ఏపీఎంఐపీ ద్వారా అమలు చేయాలని సూచించారు. ఫర్టిగేషన్ విధానం ద్వారా అధిక దిగుబడి పొందడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విధానాన్ని రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.జిల్లా లో అన్ని వ్యవసాయ మరియు అనుబంధ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని నూతన విధానాలపైన శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా జిల్లాలో అందరూ రైతులు కు చేరే విధంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఆత్మ వారు ప్రణాళికలు తయారు చేసి వాటిని అమలు పరచవలసిందిగా పేర్కొన్నారు. అలాగే నూతన సాంకేతిక విధానాలను అగ్రి స్టార్టప్ కంపెనీ లను గుర్తించి వాటి యొక్క మోడల్ ను పరీక్షించి అలాగే వాటి సర్టిఫికేషన్ చేయించి రైతులలో తీసుకుని పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో మార్కెట్ ధరకే పశుసంవర్ధక శాఖ వారు మరియు సహకార సంఘం వారు కలిసి ఏడు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద పాల దాణా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా పాడి పశువులు పాల దిగుబడి పెరగడానికి అవకాశం ఉన్నందున రైతులు సద్వినియోగం చేసుకొని మిగిలిన మండలాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేయవలసిందిగా జెడి పశుసంవర్ధక శాఖ సూచించారు. మార్కెటింగ్ శాఖ పరిధిలో ఉన్నటువంటి గోడౌన్లను అవసరం ఉన్న వారికి ఉపయోగించే విధంగా మార్కెటింగ్ శాఖ చర్యలు తీసుకోవాలని, ఉత్తమ మార్కెట్ విధానాలను అనుసరించాలని, పంటల వారీగా వస్తున్న ఆదాయాన్ని మరింతగా పరిశీలించాలని ఆదేశించారు.సెరికల్చర్ యందు సాగు చేస్తున్నటువంటి పంటల విస్తీర్ణంలో 6000 ఎకరాలలో ఏపీ సీఎఫ్ పద్ధతుల ద్వారా సాగు చేసే విధంగా రైతులలో అవగాహన కల్పించి మంచి దిగుబడి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సెరికల్చర్ అధికారికి ఆదేశించారు.జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం అవ్వడానికి వ్యవసాయ మరియు అనుబంధ శాఖ అధికారులు అందరూ సమన్వయంతో కృషిచేసి వాటిని బలోపేతం చేయవలసిందిగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవి కుమార్, ఉద్యానవన అధికారి పద్మలత , పి.డి.ఆత్మ, నారాయణ నాయక్, ఏపీఎంఐపీ పిడి రఘునాథ్ రెడ్డి, సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ రేణుక , డిఆర్ డి ఏ అడిషనల్ పి.డి. రాధా రాణి, డ్వామా పి. డి. సలీం భాష కో-ఆపరేటివ్ అధికారి అరుణ కుమారి, నాబార్డ్ మేనేజర్ అనురాధ ఎఫ్ . పి.ఓ. సభ్యులు, వివిధ అగ్రిటెక్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710